ప్రజాశక్తి

సోమవారం 27 ఫిబ్రవరి 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా





నిరాశాజనకంగా మినుము



- తెగుళ్లతో కొన్ని ప్రాంతాల్లో తగ్గిన దిగుబడులు
- రబీలో కృష్ణాజిల్లా వ్యాప్తంగా 3.15 లక్షల ఎకరాల్లో పంట సాగు
- క్వింటా రూ.7,300కు కొనుగోలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

రబీ సీజన్‌లో జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో సాగైన మినుము హార్వెస్టింగ్ ముమ్మరంగా జరుగుతోంది. తెగుళ్ళ కారణంగా కొన్ని ప్రాంతాల్లో దిగుబడులు గణనీయంగా పడిపోయాయి. మరికొన్ని ప్రాంతాల్లో దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. దిగుబడులు తగ్గడంతో గతేడాదితో పోల్చితే మార్కెట్‌లో మినుముకు క్వింటాకు రూ. 700 వరకు అదనంగా ధర లభిస్తోంది. క్వింటా రూ.7,300 చొప్పున ప్రయివేటు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. సార్వా వరి నారుమళ్ళల్లో రెండో పంటగా రబీలో అత్యధిక విస్తీర్ణంలో రైతులు మినుము పంట సాగుచేశారు. సారవంతమైన నల్లరేగడి నేలల్లోనే ఈ పంటను సాగు చేస్తారు. జిల్లావ్యాప్తంగా 3.15 లక్షల ఎకరాల్లో మినుము సాగయ్యింది. నవంబర్ రెండోవారం నుంచి డిసెంబర్ చివరి వారం వరకు వరి మాగాణుల్లో మినుము విత్తుకున్నారు. 80 రోజుల నుంచి 100 రోజుల కాలపరిమితి కలిగిన ఈ పంట ముందుగా విత్తిన ప్రాంతాల్లో హార్వెస్టింగ్ అందుబాటులోకి వచ్చింది. పెనమలూరు, కంకిపాడు, ఉయ్యూరు, పెదపారుపూడి, తోట్లవల్లూరు, ఉయ్యూరు, పమిడిముక్కల, పామర్రు, మొవ్వ, గుడ్లవల్లేరు, ఉంగుటూరు, బాపులపాడు తదితర మండలాల్లో ఎక్కువ విస్తీర్ణంలోని మినుము పంటను యంత్రాలతో హార్వెస్టింగ్ చేస్తున్నారు. గంటకు రూ. 2,300 చొప్పున హార్వెస్టింగ్ యంత్రానికి కిరాయి వసూలు చేస్తున్నారు. ఎకరానికి మూడు వేలు ఖర్చు అవుతోంది. సాధారణ పద్ధతుల్లో మినుము తీతకు నాలుగు వేలు వరకు ఖర్చు అవుతోంది.

గతేడాదికంటే రూ. 1000 ఎక్కువ

డిసెంబర్‌లో కొన్ని మండలాల్లో కురిసిన వర్షాలు ప్రభావం పంట సాగుపై పడింది. పొలాల్లో అవసరమైన దానికన్నా తేమ ఎక్కువ అవ్వడంతో మినుము పంటను తెగుళ్ళు ఆశించాయి. పెడన, గూడూరు, మోపిదేవి,ఘంటసాల, మొవ్వ తదితర మండలాల్లోని కొంత విస్తీర్ణంలోని తెగుళ్ళు ఆశించి పంట దెబ్బతింది. సగటు దిగుబడులు ఎకరానికి మూడున్నర నుంచి నాలుగు బస్తాలుగా ఉంటుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది. మినుము హార్వెస్టింగ్ సమయంలో గత ఏడాది క్వింటా మినుములు రూ. 6500కు వ్యాపారులు కొనుగోలు చేశారు. ఈ ఏడాది దిగుబడులు తగ్గుతాయని అంచనా ఉండటంతో ధర పెంచారు. క్వింటాకు రూ. 7,300కు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. దీంతో నూర్చిన మినుములు నూర్చినట్లు రైతులు విక్రయిస్తున్నారు.

సత్యనారాయణ మృతి ప్రజా ఉద్యమాలకు తీవ్ర నష్టం

ప్రజాశక్తి-పెనమలూరు



నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

సీపీఎం మాజీ సభ్యులు, పార్టీ శ్రేయోభిలాషి, బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ డీజీఎం (అకౌంట్స్), పర్యావరణ రక్షణ కోసం పాటుపడుతున్న అల్లంశెట్టి సత్యనారాయణ మృతి ప్రజా ఉద్యమాలకు తీవ్ర నష్టమని ఆ పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబులు అన్నారు. గుండెపోటుతో పెనమలూరు మండలం పోరంకి ప్రభునగర్‌లో సత్యనారాయణ తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. సత్యనారాయణ టెలికాంశాఖలో విజయవాడ సిపిఎం శాఖా కార్యదర్శిగా పనిచేశారు. బీఎస్ఎన్ఎల్‌లో ఉద్యోగ విరమణ పొందిన తర్వాత పర్యావరణ రక్షణకోసం, గ్రీన్ ట్రిబ్యునల్‌లో, సుప్రీంకోర్టులో ప్రభుత్వాలపై కేసులు వేసి గెలిచారు. కాలుష్యానికి వ్యతిరేకంగా, పక్షుల ప్రేమికుడిగా ఉండేవారు. ప్రభుత్వరంగ పరిరక్షణ కోసం పాటు పడుతుండేవారు. పార్టీ అభివృద్ధికి తనవంతు కృషిచేశారు. ఆయన ఉద్యోగంలో వుండగా అనేక ఆటుపోట్లను తట్టుకుని పని చేశారు. ప్రభుత్వ రంగ పరిరక్షణ ఉద్యమాల్లో పాల్గొనే వారు. ప్రజాసంఘాల్లో పనిచేస్తున్న కార్యకర్తలు ఇబ్బందుల్లో ఉంటే వారికి తోడ్పాటును అందించే వారు. సత్యనారాయణ మృతి సిపిఎం, ప్రజా ఉద్యమాలకు తీవ్రమైన లోటని వై.నరసింహారావు పేర్కొన్నారు. ఆయన పార్థివ దేహంపై ఎర్రజెండాను కప్పారు. సీఐటీయూ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఎ.కమల, మండల ప్రజాసంఘాల కమిటీల నాయకులు యు.త్రిమూర్తులు, ఎస్ కే.ఖాసిం, ఎస్ కే మస్తాన్, నార్నె వెంకట్రావు, పంచకర్ల రంగారావు, టీ.నరేష్ ,పి.పాతాల లక్ష్మి, ఎన్‌వి శాస్త్రి, రిటైర్డ్ బీఎస్ఎన్ఎల్ నాయకులు బోస్ భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

హామీల అమల్లో విఫలం

- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై పోరాటం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు
- 35 మంది సిపిఎంలో చేరిక

ప్రజాశక్తి-విజయవాడ: గత నాలుగేళ్లలో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని, ఇలాంటి తరుణంలో వాటి సాధన కోసం పార్టీ నిర్వహించే పోరాటాలకు ప్రజలు అండదండల నివ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు పిలుపునిచ్చారు. కృష్ణలంక 21వ డివిజన్ కల్పన ప్రింటర్స్‌రోడ్డులో కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం సభ జరిగింది. ఈ సభ సందర్భంగా 35 మంది సిపిఎంలో చేరారు. పార్టీ నేతలు బాబూరావుతో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ యువకుల మెడలో సిపిఎం కండువాను వేసి పార్టీలోకి ఆహ్వానించి, అభినందించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్ల కాలంలో ప్రజలకిచ్చిన వాగ్ధానాలను అమలు చేయకుండా మరో మారు ప్రజలకు మభ్యపెట్టడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమవుతున్నాయని విమర్శించారు. నిత్యావసర సరుకులు, గ్యాస్, డీజిల్, పెట్రోల్ తదితర సర్వం అన్నింటి ధరలు ఆకాశాన్నంటుతూ భరించలేని స్థితిలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్యాస్ సిలిండర్ రూ. 1200 అయ్యిందన్నారు. ధరలు పెరగడానికి కేంద్రం (మిగతా 6లో)

గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి

- త్వరలో విఎంసి నూతన భవనం పనులు ప్రారంభం
- విఎంసి చీఫ్ ఇంజినీర్ ఎం.ప్రభాకరరావు

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయడానికి చర్యలు తీసుకున్నామని విఎంసి చీఫ్ ఇంజినీర్ (సిఇ) ఎం.ప్రభాకరరావు పేర్కొన్నారు. నగర వ్యాప్తంగా ఆయా పథకాల కింద చేపట్టిన పనుల్లో కొన్ని పనులు పూర్తి కాగా, మరికొన్ని జరుగుతున్నాయని, ఇంకొన్ని టెండర్ల దశలో ఉన్నాయన్నారు. జనరల్ నిధుల ద్వారా చేపడుతున్న వర్క్స్, 14, 15వ ఆర్థిక సంఘం, గడపగడపకు మన ప్రభుత్వం, నాడు-నేడు తదితర పథకాల కింద చేపట్టిన



వివిధ అభివృద్ధి పనుల గురించి ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు.

ప్రశ్న: నగరంలో సమ్మర్ యాక్షన్‌ప్లాన్ ఎంత వరకు వచ్చింది?

జ: విజయవాడ నగర పరిధిలోని శివారు ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల్లో ఎక్కడయితే నీటి ఎద్దడి తలెత్తుతుందో



అటువంటి చోట్ల మంచినీటి ట్యాంకర్ల ద్వారా ప్రజలకు మంచినీటిని సరఫరా చేయడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం (మిగతా 6లో)

కృష్ణానదిలో ఈత పోటీలు



వార్త 4లో

విఆర్ఎ సంఘం నూతన కమిటీ ఎన్నిక



ప్రజాశక్తి -తిరువూరు : గ్రామ సేవకుల సంఘం(విఆర్ఎ) తిరువూరు రెవెన్యూ డివిజన్ నూతన కమి టీ అధ్యక్షులుగా ముచ్చింతల రాంబాబు, కార్యదర్శిగా కె.వెంకట కష్ణయ్య లు ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. రెవి న్యూ డివిజన్ స్థాయి విఆర్ఎల విస్త త సమావేశం తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఎస్.కె. కా సిం అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అధ్యక్ష, కార్యదర్సులతో పా టు గౌరవ అధ్యక్షులుగా ఎస్వీ. భద్రం, ఉపాధ్యక్షుడిగా జి.ఆదిలక్ష్మి, సహాయ కార్యదర్శి కె.భాస్కరరావు, కోశాధికా రిగా కోట శ్రీనివాసరావు, కమిటీ సభ్య లుగా తిరుపతిరావు, సౌజన్య, తార్ద మ్మలు ఎన్నికయ్యారు. ఈకార్యక్రమం లో విఆర్ఎల సంఘం జిల్లా నాయకు లు బొడ్డు వెంకటరత్నం, కె.శ్రీనివాసరా వు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్. శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



'విజ్ఞాన్' పాఠశాలలో వీడ్కోలు వేడుక

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరు విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం రాత్రి 9వ తరగ తి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థు లకు నిర్వహించిన వీడ్కోలు వేడుక ఉత్సాహంగా జరిగింది. పదవ తరగతి వరకు ఎంత క్రమశిక్షణతో చదివారో ఉన్నత విద్యను కూడా అవిధంగానే కొనసాగించి మంచి విద్యార్థులుగా పేరు సంపాదించుకుని ఉన్నత శిఖరా లను అధిరోహించాలని పాఠశాల వ్యవ స్థాపకులు శేఖర్ విద్యార్థులకు సూచిం చారు. వ్యక్తిగత శ్రద్ధ, సబ్జెక్టుపై అవగా హన కలిగి ఉన్నప్పుడే అత్యధిక మా ర్కులు సాధించే అవకాశం ఉంటుంద న్నారు. అనంతరం విద్యార్థులు ప్రద ర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈకా ర్యక్రమంలో ముఖ్య అతిథి కందిమల్ల శేషగిరిరావు, ప్రిన్సిపాల్ మధు, ఉపా ద్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన : టిడిపి

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండలం పెండ్యాల గ్రామంలో. శనివారం ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన కొనసాగిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి అరాచక పాలనను సాగనంపాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి షేక్ అల్లీ పాష, నాయకులు షేక్ దిలావర్, షబ్బీర్, కొండ, తదితరులు పాల్గొన్నారు

జనసేన పార్టీ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్లలో ఆదివారం జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. స్తానిక నెహ్రూ సెంటర్ లో ఏర్పాటుచేసిన జనసేన క్రియాశీల సభ్యత్వాల శిబిరం వద్ద యువత పెద్ద ఎత్తున పాల్గొని క్రీయాశీలక సభ్యత్వం తీసుకున్నారు. గతంలో సభ్యత్వలను నమోదు చేయించుకున్న వ్యక్తులతో పాటు నూతన సభ్యత్వాల నమోదు పార్టీకి కొత్త బలాన్ని చేకూరుస్తుందని పార్టీ నాయకుల పేర్కొన్నారు. జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి భీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈనెల 28వ తేదీ వరకు క్రియాశీల సభ్యత్వాలు నమోదు చేసేందుకు అవకాశం ఉందని మండల పరిధిలోని ప్రతి జనసేన పార్టీ కార్యకర్త అభిమాని సభ్యత్వం నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. నాయకులు నాయని సతీష్ పుప్పాల వేణుగోపాల్, పెద్దినీడి హరిబాబు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్రౌండ్ నందు రామిశెట్టి సాయి సంగమేష్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ వారి ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ఆదివారం రాత్రి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ క్రీడలు నిర్వహించడం సంతోషదాయ కమన్నారు. 14 రోజుల నుంచి జరిగే ఈ క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో మొదటి విజేతగా సాయి సంగమేశ్ 11 (జగ్గయ్యపేట) వారు నిలిచారని, రెండో విజేతగా కె అర్ పోలీస్ 11, మూడో విజేతగా బాబు జయంతి 11 వారు నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్, టీమ్స్ స్టే అండర్ భాను సభ్యులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

పోరుబాట మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నందిగామ : జగనన్న ఇళ్ళ నిర్మాణానికి ప్రతి ఒక్క లబ్ధిదారులకి ఐదు లక్షల ఇవ్వాలి అనే నినాదంతో మార్చి రెండవ తేదీన సిపిఐ ఆధ్వర్యంలో విజయవాడలో సిపిఐ పోరుబాట తో తలపెట్టనున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ సెక్రటరీ దోనేపూడి శంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం నందిగామ సిపిఐ కార్యాలయంలో సిపిఐ పోరుబాట వాల్ పోస్టర్ ను స్థానిక నాయకులతో కలిసి ఆయన విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోలినేని నాగభూషణం ,సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్టా చామంతి, మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు, పట్టణ కార్యదర్శి వేముల వీరయ్య పాల్గొన్నారు.



టిడ్కో లబ్ధిదారునికి న్యాయం జరిగేంత వరకు పోరాటం

ప్రజాశక్తి -వన్‌టౌన్ : ప్రతి టిడ్కో ఇంటి లబ్ధిదారునికి న్యాయం జరిగేంత వరకు సిపిఐ పోరాటం చేస్తామని సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యురాలు పంచదార్ల దుర్గాంబ తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలోని 38వ డివిజన్‌లో లబ్ధిదారుల నుండి అర్జీలను స్వీకరణ కార్యక్రమం ఆదివారం సిపిఐ ఆధ్వరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యురాలు పంచదార్ల దుర్గాంబ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లబ్ధిదారులందరికీ న్యాయం జరగాలని మార్చి రెండవ తేదీన విజయవాడలో జరగనున్న మహా ధర్నాన్ని జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్క లబ్ధిదారులు కదలి రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో 38వ డివిజన్ కార్యదర్శి కంచర్ల నాగేశ్వరరావు, స్థానిక నాయకులు గునుపుడి సింహాచలం, ఎస్.కె. షమ్ షు, కోట రాంబాబు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయానికి యాత్రికుల రద్దీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రికి ఆదివారం సందర్భంగా శ్రీ అమ్మవారి దర్శనార్థం భక్తజనం అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తుల రద్దీ దష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ ఏర్పాట్లును పర్యవేక్షించారు. నిత్య ఆర్జిత సేవలైన శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, శ్రీ చక్రనవావరణార్చన, చండీ హోమం, శాంతి కళ్యాణం మరియు ఇతర సేవల యందు విశేషంగా పాల్గొని, శ్రీ అమ్మవారిని స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు.



జ్యూస్ పంపిణీ

ప్రజాశక్తి -వన్‌టౌన్ : వేసవి కాలం ప్రారంభం కారణంగా నేటి నుండి వివిధ రూపాలలో పేదలకు, ప్రయాణీకులకు శీతల పానీయాలు అందిస్తామని నగర నాయకులు కొరగంజి భాస్క రరావు చెప్పారు. ఆదివారం దుర్గగుడి ఫ్లైఓవర్ వద్ద ప్రజలకు 100 గ్లాసుల చక్కెర కేళీ జ్యూస్‌ను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు పోతిన వరప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఏటా వేసవి కాలంలో కొరగంజి భాస్కరరావు ఇటువంటి కార్యక్రమం చేపట్టి వేసవి తాపాన్నించి ప్రజలకు ఊరట కలిగించడం అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో మజ్జి ఈశ్వరరావు, బంక అప్పారావు, కొరగంజి భాను, పోతిన వరప్రసాద్, తణుకు శంకర్ నాయుడు, తదితరులు పాల్గొని అక్కడ భవాని భక్తులకు, ప్రజలకు జ్యూస్ పంపిణీ చేశారు.

స్వాతంత్ర్య సమరయోధుడు నంబూరి మృతి

ప్రజాశక్తి-కంచికచర్ల : స్వాతంత్ర్య సమర యోధుడు, కంచికచర్ల మాజీ ఉప సర్పంచ్ నంబూరి పెద నరశింహారావు (94) అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున మృతిచెందారు. 1981-85 మధ్య కాలంలో కీర్తిశేషులు కాలవ శీతారామయ్య సర్పంచ్ గా చేసిన సమావేశంలో నంబూరి పెద నరశింహారావు ఉప సర్పంచ్ గా పనిచేశారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. కొంత కాలంగా అనారోగ్యంతో గురైన ఆయన పరిస్థితి విషమించి ఆదివారం తెల్లవారుజామున మతి చెందారు. ఆయ నకు భార్య, 6 గురు కుమారులు ఉన్నారు. నంబూరి పెద నరశింహారావు మత దేహాన్ని పలువురు సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు.



పూర్వ విద్యార్థుల సమావేశం

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం ప్రిన్సిపాల్ సుశీలరావు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా పూర్వ విద్యార్థి, రిటైర్డ్ హిందీ ఉపాధ్యాయులు రఘు నందన్ తాను రచించిన ప్రతిజ్ఞ రూపకర్త పైడిమర్రి పుస్తకాన్ని భారతదేశంలోనే మొదటిసారిగా పైడిమర్రి వెంకట సుబ్బారావు ముఖచిత్రంతో తపాలా శాఖ విడుదల చేసిన ప్రత్యేక పోస్టల్ కవరును ప్రిన్సిపాల్ సుశీలరావుకు బహుకరించారు. ఈకార్యక్రమంలో పుర్వ విద్యార్థుల సంఘ సభ్యులు ఉ య్యూరు అనసూయ, రంగారావు, రాజు, పింగళి తిరుపతయ్య, ఎర్రమిల్లి రమణమూర్తి, కంచి చంద్రశేఖర్, యరమల ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-సింగ్‌నగర్ : పుట్టింటికి వెళ్లిన తన భార్య తిరిగి రాలేదని నున్న పోలీస్‌స్టేషన్‌లో ఓ భర్త ఫిర్యాదు చేశాడు. వివరాల ప్రకారం అజిత్ సింగ్ నగర్ పరిధిలో గల వాంబే కాలనీకు చెందిన ఎర్నాంటి రవితేజకు నాలుగు సంవత్సరాల క్రితం వివాహమైంది. అయితే ఈనెల 25వతేదీన తన భార్య పుట్టింటికి వెళ్లి వస్తానని చెప్పి సంవత్సరం వయస్సు కుమారుడిని వెంటబెట్టుకొని వెళ్లిందని, కానీ పుట్టింటికి వెళ్లలేదని భర్త రవితేజ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు నున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఆరోపణలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివద్ధిని చూసి ఓర్వలేక అధికారం కోసం ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు తన దుష్ట చతుష్టయంతో అనేక వ్యూహాలను చేస్తూ పచ్చ మీడియా ద్వారా విషపురాతలు రాయిస్తున్నారని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్ బాజీ తదితర నాయకులతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక దినపత్రికలో ప్రచురితమైన పట్టణంలోని ఊరు చెరువు గురించి అవస్తవాల కథనంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమసంపాదన కోసం చెరువుని అడ్డు పెట్టుకోవాల్సిన అవసరం తమకు లేదని, చెరువు అభివద్ధి అనే ప్రాజెక్టు ఇప్పటిది కాదని 20ఏళ్ళ క్రితమే మా శాసనసభ్యులు సామినేని ఉదయభాను విజన్ ఊర చెరువు అభివద్ధి అన్నారు. అందుకోసమే సుమారు 5 కోట్ల వ్యయంతో చెరువు అభివద్ధి చెయ్యాలనే చిత్తశుద్ధితో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర.

చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

సిఐటియు కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు వై.నరసింహారావు



మాట్లాడుతున్న వై.నరసింహారావు



మాట్లాడుతున్న హరిబాబు

ప్రజాశక్తి-ఉయ్యూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఏప్రియల్ ఐదో తేదీన జరప తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు వై.నరసింహారావు కోరారు. సీఐటీయూ, కౌలు రైతులు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెనమలూరు నియోజకవర్గ స్థాయి ప్రజాసంఘాల సమన్వయ కమిటీ సమావేశం ఉయ్యూరులోనే స్థానిక శ్రామిక భవనంలో జరిగింది. ఈ సందర్భంగా వై.నరసింహారావు మాట్లాడుతూ కార్మికులు, రైతులు, కౌలు రైతులు పాల్గొని చలో ఢిల్లీ ధర్నాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి రవి, వ్యవసాయ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యు. త్రిమూర్తులు, రైతు సంఘం నాయకులు వి.శివశంకర్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి.రాజేష్, సిఐటియు కంకిపాడు, ఉయ్యూరు మండల కార్యదర్శులు టీ.నరేష్, ఎస్.బాలగంగాధర్, అధ్యక్షులు ఎస్ కే ఇస్మాయిల్, వ్యవసాయ కార్మిక, రైతు, కౌలు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసుకున్న కేంద్రం
ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు

పామర్రు : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు విమర్శించారు. ఉద్యోగులు, కార్మికులు, రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏప్రియల్ ఐదోతేదీన జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ పామర్రులోని ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగిన సమావేశానికి సిఐటియు పామర్రు డివిజన్ నాయకుడు ఒడుగు గంగాధర్‌ప్రసాద్ అధ్యక్షత వహించారు. హరిబాబు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్ని స్తోందన్నారు. వ్యవసాయంలో యాంత్రీకరణకు పెద్దపీట వేస్తోందన్నారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తున్న రైతులు, కౌలు రైతులకు గిట్టుబాటు ధరలు అందని పరిస్థితులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో కొనసాగు తున్నాయన్నారు. ఈనేపథ్యంలో ఏప్రిల్ 5వ తేదీన జరిగే చలోఢిల్లీ కార్యక్రమంలో రైతులు, కౌలు రైతులు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎపి కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు కోసూరి శివనాగేంద్రరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం ప్రకాశరావు, శ్రామిక మహిళా నాయకురాలు కె.ఉమాదేవి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలం : రావి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గుడివాడ నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జ్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. ఇదే ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని కుచికాయ లపూడి గ్రామంలో టిడిపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడ్డారని దానికి రాష్ట్ర ప్రభుత్వం కారణమని అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలిసి జగన్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పొట్లూరు ఈశ్వరరావు, అడుసుమిల్లి రమేష్, ఆలూరు వెంకటేశ్వరరావు, కొడాలి వెంకటేశ్వరరావు, ఊరా సునీల్ చదివే పాల్గొన్నారు.

కుటుంబరాజుకు సత్కారం

ప్రజాశక్తి-ఉయ్యూరు : శ్రీజగదంబా సేత సోమేశ్వరస్వామి పాలక మండలి అధ్యక్షుడు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు చిందా వీరవెంకటకుటుంబరాజును ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. విజయవాడలో శనివారం జరిగిన కార్యక్రమంలో కుటుంబరాజుకు చాంబర్‌ఆఫ్ కామర్స్ ఉయ్యూరు నుంచి సభ్యత్వం ఇచ్చి సత్కరించారు.వ్యాపారంతో పాటు సేవాకార్యక్రమాలు చేస్తున్న కుటుంబరాజుకు సభ్యత్వమిచ్చి సత్కరించడం సంతోషకరంగా ఉందని ఏపీ చాంబర్‌ఆఫ్ కామర్స్ రాష్ట్ర అధ్యక్షుడు వక్కలగడ్డ భాస్కరరావు అన్నారు. ఈ సందర్భంగా కుటుంబ రాజుకు పలువురు అభినంద నలు తెలియజేశారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-గుడివాడ : ప్రముఖ రంగస్థల నటి గొట్టాపు శివకుమారి ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స చేయవలసి ఉన్నదని వైద్యులు తెలుపాడంతో గుడివాడ- చార్లీ చాప్లిన్ కామెడీ క్లబ్ సభ్యులు ఆదివారం అమెకు అర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు నరహరిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో క్లబ్ తరపున రూ.5 వేలు, యార్లగడ్డ ఫైన్ ఆర్ట్స్ వ్యవస్థాపకులు యార్లగడ్డ సత్యనారాయణచే రూ.10 వేలు మొత్తం రూ15వేలు ఆర్థికసహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మట్టా రాజా, శీరం శ్రీనివాసరావు, వంగా శ్రీనివాస్(వంశీ), ఆర్.వి.ఎల్ నరసింహారావు,కుంపటి రంగారావు పాల్గొన్నారు.

పదవులకు రాజీనామా

ప్రజాశక్తి-గుడివాడ : టిడిపి బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరపల్లి కోటి తన పదవికి రాజీనామ చేస్తునట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ టిడిపి ఇన్చార్జ్ రావి వెంకటేశ్వరరావు తనను ఎంతగానో ప్రోత్సహిం చారన్నారు. అయితే ఇటీవల కొంత మంది రావి పేరును వాడుకుని పార్టీకి అన్యాయం చేస్తున్నారన్నారు. అందుకే తాను పదవులకు రాజీనామా చేస్తున్న తప్ప పార్టీకి కాదన్నారు.

ప్రపంచ శాంతి కోరుతూ బైకు ర్యాలీ

ప్రజాశక్తి-గుడివాడ : ప్రపంచ శాంతిని కోరుతు అవిలాపురి చిన్న తేరిజమ్మ దేవాలయం(ఆర్‌సియంచర్చి) గుడ్‌మెన్‌పేట విచారణ పరిధిలోని సుమారు 50 మంది దీక్షపరులు గుడివాడ నుండి పెద్దఆవుటుపల్లి లోని జోషప్ తంబి సమాధి వద్దకు ఆదివారం బైక్‌ల ర్యాలీగా వెళ్ళారు. విచారణ గురువు ఫాదర్ మండపాటి లూయిస్‌రాజు బైకు ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ నేడు ప్రపంచంలో శాంతి లేదన్నారు. ఒక దేశంపై మరోక దేశం, ఒక రాష్ట్రంపై మరో రాష్ట్రలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తు శాంతిని లేకుండా చేస్తున్నారన్నారు. దీక్ష పరులు ఎంతో నిష్టతో శాంతితో ఉంటారన్నారు. అందుకే వారి ద్వారా ప్రపంచానికి శాంతి కలగాలని గుడివాడ నుండి పెద్ద ఆవుటపల్లి వరకు బైక్ ర్యాలీని నిర్వహించినట్లు తెలిపార. ఈ కార్యక్రమంలో ఫారిస్ కమిటి సభ్యులు, దీక్షపరులు పాల్గొన్నారు.

28న టైలర్స్‌డే

ప్రజాశక్తి-గుడివాడ : ఈ నెల 28న గుడివాడలో టైలర్స్‌డే వేడుకలను టైలర్స్ వర్కర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ వర్కింగ్ అధ్యక్షులు లంకపల్లి లాజర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 28న తేదిన స్థానిక టైలరింగ్ బజార్‌లో టైలర్స్ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఊరిగింపు నిర్వహిస్తామన్నారు. ఈ కారక్రమాకి ప్రతి టైలర్ పాల్గొని విజయవంతం చేయాలని లాజర్ తెలిపారు.

బిజెపి అప్రజాస్వామిక విధానాలను వ్యతిరేకించాలి : రఘు

ప్రజాశక్తి - గుడివాడ : కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ తన ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకునేలా అందరూ ఏకం కావాలని జిల్లా ప్రజా సంఘాల నాయకులు ఆర్.రఘు పిలుపు నిచ్చారు. గుడివాడ సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ కార్మిక కర్షక వ్యవసాయ కార్మిక సమస్యలు పరిష్కారం కోసం ఏప్రిల్ 5 ఢిల్లీలో లక్షలాది మందితో ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ ఈ ఎనిమిదేళ్లకాలంలో కార్మిక సమస్యలు గానీ, రైతాంగ సమస్యలు కానీ, వ్యవసాయ కార్మికుల సమస్యలు కానీ పట్టించుకోకుండా సంపదంతా కార్పొరేట్ వ్యక్తులకి దోచిపెడతూ రెండో పక్కన మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మురాల రాజేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ సి పి రెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు బివి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ రఘు


శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు శొంఠి ఉమామహేశ్వరరావు, సిఐటియు పట్టణ కార్యదర్శి టి లక్ష్మణరావు, రేపాని కొండ, వత్తిదారుల సంఘం నాయకులు సిహెచ్ శివ, కౌలు రైతు నాయకులు గంటా అక్కయ్య, జీ వెంకటేశ్వరరావు క్రీస్తు రాజు మధ్యాహ్న భోజన పథక నాయకులు రమాదేవి, నిమ్మగడ్డ రామ తులసి, లూర్దు మేరీ, అంగన్వాడి నాయకులు విజయలక్ష్మి, మహిళా సంఘం నాయకులు రజిని, వీరమ్మ పాల్గొన్నారు.

రూ.5.07 కోట్లతో మౌళిక వసతులు : ఎంపి

మచిలీపట్నం అర్బన్ : జిల్లాలోని రూ 5.07 కోట్ల నిధులతో ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చే ప్రయత్నం చేస్తున్నామని బందరు ఎంపి బాలశౌరి ఒక ప్రకటనలో తెలిపారు. పవర్ ఫైనాన్సు కార్పోరేషన్ 5 కోట్ల సియస్ఆర్ నిధులతో జిల్లాలో వైద్య, ఆరోగ్య, మౌలిక వసతులు, వైద్య పరికరాలు ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మచిలీపట్టణం పార్లమెంట్ పరిధిలోని మండలాలు, గ్రామాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కొరకు గతంలో పవర్ ఫైనాన్సు కార్పొరేషన్ సిఎస్ఆర్ నిధులు కేటాయించాలని కోరామన్నారు. అవనిగడ్డ, చల్లపల్లి, గూడూరులోని కమ్యునిటీ హెల్త్ సెంటర్లు, గుడివాడ ఏరియా ఆసుపత్రి, ఇంకా 522 గ్రామాలకు సంబంధించి 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మొదటి విడతగా రూ.5.07 కోట్లు మంజూరు చేసిందన్నారు. మచిలీపట్టణం నియోజకవర్గంలోని చిన్నాపురం, చేవెంద్ర పాలెం , పెడన నియోజకవర్గంలోని పెడన, బంటుమిల్లి, పేదతుమ్మిడి, గుడివాడ నియోజక వర్గంలోని రామాపురం, రుద్రపాక, గుడ్లవల్లేరు, కౌతవరం, మోటూరు, పామర్రు నియోజకవర్గంలోని పామర్రు, వెంటాప్రగడ, పెదపారు పూడి, ఎలమర్రు, నిమ్మకూరు, కనుమూరు, జమ్మిగొల్లేపల్లి, వీరంకిలాకు, కపిలేశ్వర పురం, చినఓగిరాల, పెనమలూరు నియోజక వర్గంలోని కాటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గర్భిణీలు, చిన్న పిల్లలకు వైద్య సహాయం అందించేందుకు 13 వైద్య పరికరాలు, లాబ రేటరీలకు 5 పరికరాల కొరకు ఒక్కొక్క పిహెచ్‌సికు రూ14 లక్షల వ్యయంతో పరికరాలను కొనుగోలు చేసినట్లు వివరించారు.

‘పట్టాభి మెమోరియల్ భవనం నిర్మాణం చేపట్టే వరకూ పోరాటం’

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక నిర్మాణ భవనాన్ని మచిలీ పట్నంలో ఏర్పాటు చేసేంతవరకు రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన పోరాటం



ఆగదని సంఘటన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నవరపు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం మచిలీపట్నం నగర కార్పోరేషన్ శిడింబి అగ్రహారంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన జరిగిన పరిణామం రాష్ట్ర ప్రజలందరికీ బహిర్గతమైందన్నారు. స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య గొప్ప దేశభక్తుడిగా, రాజకీయ చతురుడిగా, మహాత్మా గాంధీ భావాలకు అర్థం చెప్పే వారిగా, ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెనీ, హిందుస్థాన్ ఇన్సూరెన్స్ కంపెనీ, ఆంధ్ర బ్యాంక్, కష్ణ కోపరేటివ్ బ్యాంక్, భారత లక్ష్మీ బ్యాంక్ మొదలైన వాటిని స్థాపించారన్నారు. కులమతాలకు అతీతంగా ఎంతో మందికి ఉపాధిని కల్పించిన మహోన్నతమైన వ్యక్తి మెమోరియల్ మచిలీపట్నంలో నిర్మించేందుకు జిల్లా కలెక్టర్ స్థలం ఇచ్చి కోట్లాది రూపాయలతో నిర్మించేందుకు యూనియన్ బ్యాంక్ వారు ముందుకు వచ్చినా నేటి పాలకులు అడ్డుకోవడం చూస్తే రాష్ట్రంలోని ప్రజలందరూ చాలా బాధపడుతు న్నారన్నారు. రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, వి. రామకృష్ణారావు, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన మచిలీపట్నం పార్లమెంటు అధ్యక్షుడు,పి వి ఫణి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి ‘మా నమ్మకం నువ్వే జగన్’

ప్రజాశక్తి-చల్లపల్లి : రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 18 నుంచి ప్రత్యక్షంగా ఐదు కోట్ల మంది ప్రజలను కలిసే మహత్తర కార్యక్రమం “మా నమ్మకం నువ్వే జగన్” చేపట్టనున్నట్లు గ్రామ సచివాలయ కన్వీనర్ల రాష్ట్ర కో- ఆర్డినేటర్ కందుల రవీంద్రరెడ్డి తెలిపారు. చల్లపల్లిలో గ్రామ సచివాలయ కన్వీనర్లు, గహ సారథులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 45 వేల మంది సచివాలయ కన్వీనర్లు, 5లక్షల 25 వేల మంది గహ సారథులు మార్చి 18 నుంచి రాష్ట్రంలోని కోటీ 50 లక్షల గహాలను సందర్శించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వైఎస్సార్సీపీకి ప్రజలకు అనుసంధానకర్తలుగా పని చేస్తూ, ఐదు కోట్ల మందిని పార్టీకి మరింత చేరువ చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ చంద్రబాబు, పచ్చ మీడియా ప్రతినిత్యం అబద్దాలు ప్రచారం చేస్తున్నారు అన్నారు. జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని ఆరోపించారు. జిల్లా వైసీపీ సీనియర్ నాయకులు, ఎంపీటీసీ మోపిదేవి ద్వారకానాథ్ అధ్యక్షతన జరిగిన సభలో నియోజకవర్గ పరిశీలకురాలు



మాట్లాడుతున్న ఎంఎల్ఎ రమేష్‌బాబు


పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ ఎంపీపీ తుంగల సుమతి, నాగాయలంక జడ్పీటీసీ మోకా బుచ్చిబాబు, ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ రాష్ట్ర డైరెక్టర్ మేరుగు ఝాన్సీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానదిలో ఈత పోటీలు



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్ : ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా 23వ కృష్ణా రివర్ క్రాసింగ్ జాతీయ స్థాయి ఈతల పోటీలను ఆదివారం నిర్వహించారు. పోటీలను పశ్చిమ నియోజకవర్గ ఎంఎల్ఎ వెలంపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. తాడేపల్లి లోటస్ ఫుడ్ సిటీ నుంచి నది అవతల ఉన్న విజయవాడ దుర్గాఘాట్ వరకు జరిగిన ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి 415 మంది ఈతగాళ్లు పాల్గొన్నారు. 11 నుంచి 60 సంవత్సరాలు పైబడిన వారు ఈ ఈతల పోటీలలో పాల్గొన్నారు. వయసు ఆధారంగా ఐదు గ్రూపులుగా విభజించి పోటీలను నిర్వహించారు. పోటీల్లో బాలుర విభాగంలో మైహోం అధినేత రామేశ్వరరావు మనవడు భవన్వరూపరావు విజేతగా నిలిచాడు. 31-45 సంవత్సరాల విభాగంలో ఎన్‌టిఆర్ జిల్లా స్విమ్మర్ (హెడ్ కానిస్టేబుల్) మోతుకూరి తులసి చైతన్య విజేతగా నిలిచారు. అనంతరం జరిగిన సభలో విజయవాడ పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఆక్వా డెవిల్స్ అసోసియేషన్ చైర్మన్ గోకరాజు గంగరాజు విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కాంతిరాణా మాట్లాడుతూ పోటీల్లో పురుషులతో పాటు మహిళలూ పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈత శరీరానికి మంచి వ్యాయామం అన్నారు. ప్రతి సంవత్సరం కృష్ణా రివర్ క్రాసింగ్ ఈతల పోటీలను నిర్వహిస్తున్న ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమం ఎఆర్ ఎడిసిపి కె.శ్రీనివాసరావు, టాస్క్‌ఫోర్స్ ఎసిపి ఎన్.వి.రమణమూర్తి గారు, విజయవాడ పశ్చిమ డివిజన్ ఎసిపి కె.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్య అన్నదాన పథకానికి ప్రకాశం జిల్లా అద్దంకి మండలం గోవాడ గ్రామానికి చెందిన మాకినేని బ్రహ్మయ్య 70,000 రూపాయలు, తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ అమీర్పేట్ కు చెందిన పి. కాశీ విశ్వనాథం ధనలక్ష్మి దంపతులు అమ్మవారి కానుకగా 24,000 రూపాయలు, అన్నదానం మునకు 6,000, గోవులు సంరక్షణకు 6,000 రూపాయలు, ముసపేటకు చెందిన గట్టు. రవి కుమార్, భార్గవి దంపతులు అన్నదానం మునకు 5,000 రూపాయల, శ్రీ అంకమ్మ అమ్మవారి ఆలయ వెండి తాపడం నిర్మాణానికి 9,000 రూపాయలు ఆదివారం ఆలయ చైర్మన్ చెన్న కేశవ రావు కు విరాళాలు అందించారు. అనంతరం దాతలకు అమ్మవారి, స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



హాని కల్గించే పరిశ్రమలు మూసివేసేందుకు చర్యలు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్యం ముఖ్యమని ప్రభుత్వవిప్, శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పేర్కొన్నారు. ఆదివారం స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉదయభాను మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు హాని కలిగించే పరిశ్రమలను మూసివేసేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. మండలంలోని షేర్ మొహమ్మద్ పేట గ్రామంలో గ్రీన్ టెక్ ఎన్విరో సోల్యూషన్ లిమిటెడ్ కర్మాగారం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆరు నెలల క్రితమే పరిశ్రమలను మూసివేసేందుకు జిల్లా కలెక్టర్ కూడా నివేదిక అందించడం జరిగిందని తెలిపారు. ప్రతిపక్ష టిడిపి నాయకులు కర్మాగారాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందంటూ విమర్శలు చేయడం వారి చేతకానితనానికి నిదర్శనం అని అన్నారు. వారి రాజకీయ లబ్ధి కోసం ఈ పరిశ్రమ ఇక్కడే ఉంటున్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ కర్మాగారాన్ని తీసివేయాలంటూ గత కొన్ని నెలలుగా అధికారులకు పొల్యూషన్ బోర్డు వారికి ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా జనవరి 4వ తేదీన కర్మాగారాన్ని మూసివేయాలంటూ ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుండి ఉత్తర్వులు వచ్చాయని అన్నారు. యాజమాన్యం వారు కూడా స్పందించి కొద్ది రోజుల్లో ఈ కర్మాగారాన్ని పూర్తిగా తీసివేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పరిశ్రమలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, అంతేగాని నియోజకవర్గంలోని నిబంధనలకు విరుద్ధంగా ప్రజా ఆరోగ్యాన్ని హాని కలిగించే పరిశ్రమలను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించదని అవసరమైతే దానిపై కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంటామన్నారు.

వాకింగ్ ట్రాక్ కోసం సంతకాల సేకరణ

ప్రజాశక్తి-విజయవాడ: కృష్ణలంక 22వ డివిజన్ పద్మావతి ఘాట్ వద్ద వాకర్స్ సదుపాయం కోసం వాకింగ్ ట్రాక్ నిర్మించాలని స్థానిక డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం సంతకాల సేకరణ జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు పి కృష్ణ మాట్లాడుతూ పద్మావతి ఘాట్ పరిసర ప్రాంతాల్లో వాకర్స్ సదుపాయం కోసం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరారు. మార్వాడి గుడి శివాలయం దగ్గర ఖాళీ స్థలంలో పార్కు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జె కొండ, బత్తుల ఉమామహేశ్వరరావు, నగర నాయకులు చుక్కా శ్రీకాంత్, కొప్పిశెట్టి శ్రీనివాసరావు, ఎస్‌కె రిజ్వాన్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

కొండ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

- 44వ డివిజన్ కార్పొరేటర్ రత్నకుమారి

ప్రజాశక్తి -వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 44వ డివిజన్‌లోని కొండ ప్రాంతాల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఆ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్న కుమారి చెప్పారు. ఆదివారం 44వ డివిజన్ నాగేంద్ర స్వామి గుడి పక్క ప్రాంతంలో రూ. 12 లక్షల వ్యయంతో నూతన మెట్లు, డ్రైన్ల నిర్మాణానికి ఆమె శంకు స్థాపన చేశారు .ఈ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ 44వ డివిజన్ ఎక్కువగా కొండ ప్రాంతంలో ఉందని, కొండ ప్రాంత ప్రజలకు అవసరమైన రోడ్లు, మెట్లు , డ్రైయిన్ల వంటి సదుపాయాల కల్పనకు శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు మార్గదర్శకత్వంలో తాము కృషి చేస్తున్నట్లు వివరించారు. మంచినీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకున్నామని, కొండపై ప్రాంతంలో నివసించే ప్రజలకు కూడా చక్కగా మంచినీటి సరఫరా జరుగుతుందని ఆమె వివరించారు. వైసిపి రాష్ట్ర సహాయ



శంకుస్థాపనలో పాల్గొన్న రత్నకుమారి, దుర్గారావు

కార్యదర్శి మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ 44వ డివిజన్ సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా డివిజన్ ప్రజలకు అవసరమైన రీతిలో సంక్షేమ చర్యలు, అలాగే డివిజన్ అభివృద్ధి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ నరెడ్ల రామారావు, నాయకులు వీరంకి సత్యనారాయణ, మోపిదేవి సీతారామయ్య గుంజ యేసు రాజు, కుంభ జోజి, తిరుమల రావు,వల్లపు రాము, గుంజ కొండలరావు, అద్దేపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

500 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-మైలవరం : మైలవరం ఓల్డ్ స్టూడెంట్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సీఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో 500 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ శిబిరాన్ని ప్రవాస ఆంధ్రుడు లక్కిరెడ్డి హనిమి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా మోస్ట్ తరపున ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయ మన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. లిమోస్ట్ చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం,ఉపాధి, లక్ష్యాలతో మండల ప్రజానీకానికి ఉపయోగపడే విధంగా ముందుకు సాగుదాం అన్నారు. 13 మంది అనుభవజ్ఞులైన డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చలవాది మల్లికార్జునరావు, కాటమనేని వెంకటేశ్వరరావు, జూలూరు సుబ్బారావు, శీలం.రవీందర్ రెడ్డి, గూడూరు పకీర్ రెడ్డి, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ హనుమయ్య, డాక్టర్ మనోహర్, జయమ్మ కంటి హాస్పటల్ డాక్టర్ పిజెపి శ్రీనివాస్, చిన్నపిల్లల వైద్య నిపుణురాలు గుమ్మడపు సంఘమిత్ర, డాక్టర్ సేగం దినేష్ రెడ్డి, డాక్టర్ అనురాధ, డాక్టర్ రవిందర్ రెడ్డి,డాక్టర్ సాయి ప్రసాద్ వైద్య పరీక్షలు నిర్వహించారు. కోఆర్డినేటర్లుగా శాగం జమిల్ రెడ్డి, శ్రీనివాస్ కుమార్, కోయ సుధా, గూడూరు నాగిరెడ్డి, బైయిన శ్రీనివాసరావు, అడుసుమిల్లి. సుద ర్శన్ రావు, జొన్నలగడ్డ గంగాధర్ రావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎస్ ఎస్ కె.స్కూల్ వాలంటీర్లు పాల్గొన్నారు.



టిడిపి కరపత్రాలు పంపిణీ



ఇదేం ఖర్మలో పాల్గొన్న దూది బ్రహ్మయ్య తదితరులు

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ నియోజకవర్గంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) ఆదేశాల మేరకు 43వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దూది బ్రహ్మయ్య, క్లస్టర్ ఇన్చార్జ్ షేక్ కరీముల్లా, 45వ డివిజన్ అధ్యక్షులు దేవరకొండ చక్రవర్తి, క్లస్టర్ ఇంచార్జ్ బెవర సాయి సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 43, 45 డివిజన్లలోని ఊర్మిళానగర్, కబేళా ప్రాంతాలలో టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎంఎస్.బేగ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి సారేపల్లి రాధాకృష్ణ ఇంటి ఇంటికీ తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తెలుగు యువత అధికార ప్రతినిధి పూజల శ్రీనివాసరావు, బత్తుల వెంకటేశ్వర్లు, మర్రి వెంకటేశ్వర్లు, నాలి నాగేశ్వరరావు, వెంకట్రావు, 45వ డివిజన్‌కు చెందిన అధ్యక్షులు షేక్ హబీబ్ , రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరిశ పోగు రాజేష్, 49 డివిజన్ అధ్యక్షులు నీలం మనోజ్ కుమార్ , కె.మధు, రత్నమ్మ, మజ్జి ప్రసాద్, నరసింహారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రహదారులపై ఇష్టానుసారంగా బ్యానర్ల ఏర్పాటు

- కోర్టు ఆదేశాలను పట్టించుకోని వైనం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం రింగ్‌సెంటర్ రెండు జాతీయ రహదారులను కలుపుతుండటంతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఇక్కడ ఇప్పటికే ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు నానాయాతనలు పడుతున్నారు. పోలీసులు ట్రాఫిక్ ఆగకుండా చూసేందుకు వారి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. గత కొంత కాలంగా అటు ప్రతిపక్షం ఇటు అధికార పక్షంలో కొండపల్లి మున్సిపాలిటీ సంచలనాలకు కేంద్రబిందువుగా మారింది. మైలవరం నియోజకవర్గంలోని నాయకులంతా కొండపల్లి మున్సిపాలిటీలోని తమ త మ బ్యానర్లను ప్రదర్శించేందుకు ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్‌ను వేదికగా మలుచుకున్నారు. దీంతో పోటీలు పడుతూ మరి నాయకుల బ్యానర్లను అనుచరులు ఏర్పాటు



చేస్తున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం జాతీయ రహదారులపై ఇష్టానుసారంగా ఫ్లెక్సీలు బ్యానర్లు ఏర్పాటు చేయరాదు. ఇలా చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకునే అధికారం అధికారులకు ఉంది. కానీ అధికారులు ఏమి చేయలేని నిస్సహాయ స్థితి ఇక్కడ నెలకొంది. కొత్తగా వచ్చిన మున్సిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇష్టానుసారంగా బ్యానర్లు ఏర్పాటు చేయవద్దంటూ ప్రచారం నిర్వహించారు. ఇలా ఏర్పాటు చేసిన బ్యానర్లను మున్సిపాలిటీ అధికారులు తొలగిస్తారని లేదంటే జరిమానా సైతం విధిస్తామన్నారు. కానీ కార్యరూపం దాల్చలేదు. దీనికి కారణం అధికారులపై రాజకీయ ఒత్తిడులు ఉన్నయోమోనని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదాలకు కారణంగా మారిన బ్యానర్లను తొలగించాలని స్థానిక వాహనదారులు పాదచారులు ప్రజలు కోరుతున్నారు. అభిమానం చాటే బ్యానర్లను వారి కార్యక్రమాలు ముగిసిన వెంటనే స్వచ్ఛందంగా తొలగించుకుంటే ఇటు అధికారులకు అటు ప్రజలకు ఇబ్బందులు ఉండవు అని ప్రజలు కోరుతున్నారు.

చెస్ విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరంలో స్రవంతి హైస్కూల్, ది ఇండియన్ కింగడమ్ చెస్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ సహాయ సహకారాలతో అండర్ 11 బాలుర, బాలికల చెస్ సెలెక్షన్ టోర్నమెంట్ ఆదివారం జరిగింది. ఈ టోర్నమెంట్‌లో మొదటి రెండు స్థానాల్లో నిలచిన బాలబాలికలను రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌కు ఎంపిక చేశారు. బాలుర విభాగంలో బి.మోక్షత్రశ్రీ, అభిరామ్, ఎ.చేరిత్‌సాయి, బాలికల విభాగంలో గుణశ్రీ, వై.ఎం.నాగశుభశ్రీ విజేతలుగా నిలిచారు. అభినందన కార్యక్రమంలో స్రవంతి హైస్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ.కె.రామకృష్ణ, సాయి స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.



విజేతలను అభినందిస్తున్న నిర్వాహకులు

దుర్గారావు, గన్నవరం చెస్ కోచ్ కె.ఆనంద్, చీఫ్ ఆర్బిటర్ టి.నరేష్ , కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ ఎన్.ఎం.ఫణికుమార్ పాల్గొని విజేతలకు బహుమతులు అందచేశారు. అండర్ 11 మాత్రమే కాకుండా అండర్ 9, అండర్ 7 కేటాగిరీ విభాగాల్లో బాల బాలికలకు ప్రత్యేక బహుమతులు అందచేశారు. గన్నవరంలో చెస్ టోర్నమెంట్ జరగటం చాలా ఆనందంగా ఉందని, అతి త్వరలోనే కృష్ణాజిల్లాలో జరిగే మరిన్ని చదరంగం పోటీలకు గన్నవరం వేదిక కాబోతోందని గన్నవరం చెస్ మేనేజర్ కొడాలి ఆనంద్ తెలిపారు.

డిజిటల్ మార్కెటింగ్‌పై శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-గన్నవరం

స్వర్ణభారత్ ట్రస్ట్, ఆత్కూరు ఆధ్వర్యంలో ఉచిత లిడిజిటల్ మార్కెటింగ్ శిక్షణా తరగతులు మార్చి రెండో వారంలో ప్రారంభమవునట్లు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పరదేశి తెలిపారు. 2 నెలల శిక్షణా కాలంలో ప్రతీ రోజు ప్రాక్టికల్ శిక్షణతో పాటుగా ఇంటర్న్‌షిప్, లైవ్ ప్రాజెక్ట్స్ పై ట్రైనింగ్ ఇస్తామని వివరించారు. ఇంటర్మీడియట్ లేదా ఏదైనా గ్రాడ్యుయేషన్ వరకు చదివి 18-35 సంవత్సరాల మధ్య వయసు గల యువతీ, యువకులు ఈ శిక్షణా తరగతులకు అర్హులని పేర్కొన్నారు. ఉచిత శిక్షణతో పాటుగా వసతి, భోజనం ఉచితంగా అందిస్తామని వివరించారు. శిక్షణ అనంతరం ధృవ పత్రం, శిక్షణలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రముఖ కంపెనీలకు ఫ్రీ లాన్సర్ గా ఇంటి వద్ద నుండే పనిచేసి మనీ సంపాదించే అవకాశాలు కల్పిస్తామని వివరించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఆసక్తిగల అభ్యర్థులు 3 పిపి ఫొటోలు, ఆధార్ కాపీ, మార్క్స్ మెమొరాండం, ఫ్యామిలీ ఇన్కం కాపీలతో ట్రస్ట్ ఆఫీస్ వద్దకు వచ్చి అప్లికేషన్ ఇవ్వాలని కోరారు. ఇతర వివరాలకు చరవాణి : 93479 56659, 91000 33552లో సంప్రదించాలని కోరారు.

పేదలను ఆదుకోవటమే ధ్యేయం : శ్యామ్‌కిశోర్‌నాయుడు

ప్రజాశక్తి-చల్లపల్లి

తన సంపాదనలో కొంత ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అందించడం అలవాటుగా మారిందని శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్‌కిషోర్ నాయుడు అన్నారు. మండల పరిధిలోని వెలివోలుకు చెందిన మందపాకల కృష్ణారావు చక్కెర వ్యాధి కారణంగా కాలు తీసివేయబడి ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఈ తెలిసి కృష్ణారావుకు రూ.5000 ఆర్థిక సహాయాన్ని ఆదివారం ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మురాల శ్రీనివాసరావు, ఈపూరి ముత్యం, ఈపూరి ఏసుపాదం, బొల్లా ఫణి, మురాల



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న శ్యామ్‌కిశోర్‌నాయుడు



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న విసి కె.రామ్మోహనరావు

'ఆర్గానోలిథియం కారకాల ప్రభావం' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్

కృష్ణా విశ్వవిద్యాలయానికి చెందిన రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి.రామశేఖర రెడ్డి రచించిన 'కర్బన రసాయనశాస్త్రంలో ఆర్గానోలిథియం కారకాల ప్రభావం' అనే పుస్తకాన్ని ఎపి స్టేట్ కౌన్సిల్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఎపిఎస్‌సిహెచ్ఇ) వైస్ చైర్మన్, కృష్ణా విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.రామ్మోహనరావు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్బన రసాయనశాస్త్రంలో ఆర్గానోలిథియం కారకాల ప్రత్యేక స్థానం, ఐఐటిజెఇఇ, ఐఐటి, నీట్, ఐఐటి జామ్, సియూసెట్ (యూ.జి అండ్ పి.జి), ఎపిపిజిసెట్, సిఐర్, యూజిసినెట్, గేట్, ఏపిసెట్, ఏపిఆర్‌సెట్ వంటి పోటీ పరీక్షల్లో ఆర్గానోలిథియం కారకాలకు ఉన్న ప్రాముఖ్యత దృష్ట్యా వాటికి అనుగుణంగా రామశేఖర రెడ్డి ఈ పుస్తకాన్ని తీర్చిదిద్దిన విధానం అభినందించదగిన విషయమని ఆయన కొనియాడారు. గతంలో కూడా రామశేఖరరెడ్డి నూతన విద్యా విధానం-2020 (ఎన్ఇపి-2020) ప్రకారం మారిన ఎపి స్టేట్ కౌన్సిల్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఎపిఎస్‌సిహెచ్ఇ) సిలబస్‌కి అనుగుణంగా బిఎస్‌సి రసాయనశాస్త్రం మొదటి సంవత్సరం మొదటి, రెండో సెమిస్టర్ల పుస్తకాలను హిమాలయ పబ్లికేషన్స్, ముంబై వారి ద్వారా ప్రచురించిన విషయాన్నీ ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. భవిష్యత్తులో కూడా రామశేఖరరెడ్డి నుండి ఇలాంటి మరిన్ని పుస్తకాలూ రావాలని ఆశిస్తున్నట్లు ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణా విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.రామిరెడ్డి , ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య మారుతీ, యూనివర్సిటీ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.బాబు రెడ్డి పాల్గొన్నారు. పుస్తక రచయిత డాక్టర్ డి.రామశేఖరరెడ్డిని అభినదించారు.



సభ్యత్వ నమోదులో బండి రామకృష్ణ, లంకిశెట్టి బాలాజీ, గడ్డం రాజు తదితరులు

వారసత్వ రాజకీయాల నుంచి విముక్తి కల్గించాలి

జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కుటుంబ, వారసత్వ రాజకీయాల నుండి మచిలీపట్నం నియోజకవర్గాన్ని బంధ విముక్తిని చేయాలని మచిలీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బండి రామకృష్ణ కోరారు. జనసేన సభ్యత్వ కార్యక్రమం ఆదివారం చిన్నాపురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఇద్దరు మంత్రులు పనిచేసినా మచిలీపట్నం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. చిన్నాపురం వంటి మేజర్ గ్రామాలు అభివృద్ధి చెందకపోవడం సిగ్గుచేటని ఘాటుగా విమర్శించారు. నీతి నిజాయితీతో రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కళ్యాణ్‌కి అందరూ మద్దతు పలకాలని కోరారు. జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ అవినీతి రహిత రాజకీయాల కోసం, నియోజకవర్గ అభివద్ధి కోసం రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత నియోజకవర్గ ప్రజలపై ఉందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తన సొంత నిధులతో నష్టపోయిన కౌలు రైతులకు నష్టపరిహారం అందించిన ఏకైక పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అని బాలాజీ అన్నారు. మాజీ రాజ్య సభ సభ్యులు, మాజీ కేంద్రమంత్రి చిరంజీవి చిన్నాపురం అభివద్ధి కోసం రూ.5 లక్షలు తన ఎంపీ నిధులు కేటాయించినందుకు బాలాజీ అభినందనలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు, పెద్ద యాదర సర్పంచ్ గల్లా తిమోతి, మచిలీపట్నం నగర పార్టీ అధ్యక్షులు గడ్డం రాజు మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల సహకారంతో రాబోయే రోజుల్లో ఖచ్చితంగా జనసేన పార్టీ అధికారం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఘంటసాల వేణుగోపాలరావు (బుజ్జి), కాట్రగడ్డ నాగేశ్వరరావు, చలమలశెట్టి వెంకటరమణ,పెరవల సత్యనారాయణ, నెలకురు సర్పంచ్ బొమ్మసాని నరేష్, చిన్నాపురం ఉపసర్పంచ్ కాట్రం నాంచారయ్య, జిల్లా సహాయ కార్యదర్శిజన్ను నాగరాజు, మండల ఉపాధ్యక్షులు ఘంటసాలచంటి ,సురేష్, ధర్మ తేజ, చిలంకుర్తి పిచ్చేశ్వరరావు, ముళ్ళపూడి సుబ్బారావు, కంచర్లపల్లి చిన్న సీతయ్య, మోగంటి పవన్,ఆర్టీసీ శ్రీను, మైకేల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై నిర్లక్ష్య వైఖరికి ఎంఆర్‌పిఎస్ నిరసన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎంఆర్‌పిఎస్ కృష్ణాజిల్లా కన్వీనర్ కొల్లూరి బసవ మాదిగ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ నిర్లక్ష్యం వైఖరికి నిరసనగా మరో సంగ్రామ పాదయాత్ర మచిలీపట్నం 31 డివిజన్ శారదానగర్



నిరసన తెలియజేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

నుండి ఆదివారం ప్రారంభమైంది. ఎం ఆర్ పీ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో మార్చి 15వ తేదీ వరకూ ఈ యాత్ర జరుగుతుందని పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా మహాజన్ సోషలిస్ట్ పార్టీ సమన్వయ కర్త మంద వెంకటేశ్వరరావు, ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరేలి ఎలీషా, మాదిగ విద్యార్థుల ఫెడరేషన్ ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు దేవులూరి టోనీ, మహాజన్ సోషలిస్ట్ పార్టీ జిల్లా కో కన్వీనర్ మంద పిక్టచయ్య, జిల్లా కో - కన్వీనర్ సిద్దిలా జయరాజ్, కొక్కిలిగడ్డ నవీన్, యువ నాయకులు స్టీఫిన్, వనిగడ్డ నియోజకవర్గ యువ నాయకులు సువర్ణ రాజు, కైతేపల్లి నరేష్, కొల్లూరి దినేష్,పామర్తి దినేష్ ,చేదుర్తి రమేష్, పాగోలు మధు బాబు, కొల్లూరి మనోజ్, కొల్లూరి నవీన్, పామర్తి నితిన్ పాల్గొన్నారు.

నేడు గుడ్లవల్లేరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం మండల పరిషత్ సమావేశంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో దారపు శ్రీనివాస్ తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు కొడాలి సురేష్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు.

నేడు 'స్పందన' కార్యక్రమం : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణా జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10: 30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు ఉదయం 10 గంటలకు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించొచ్చునని పేర్కొన్నారు.

కొండాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని వేమవరం గ్రామంలోని శ్రీ కొండాలమ్మ అమ్మవారిని ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నుంచి 12 వేల మంది యాత్రికులు అమ్మవారిని దర్శించుకున్నారని ధర్మకర్తల మండలి చైర్మన్ ఎస్ వి వి కృష్ణమూర్తి తెలిపారు. భక్తులు అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి మొక్కుబడులను తీర్చుకున్నారని పేర్కొన్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా దర్శనం చేసుకునేందుకు ఆలయ అధికారులు, తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



మొదటిపేజీ తరువాయి

హామీల అమల్లో విఫలం

కారణమైతే, దానికి లొంగిపోయిన రాష్ట్ర వైసిపి ప్రభుత్వం నోరుమెదపడం లేదని విమర్శించారు. అన్ని రకాలుగా భారాలు పెంచుతూ ప్రభుత్వాలు ఎడాపెడా వాయిస్తున్నాయన్నారు. నాలుగేళ్లయినా జగనన్న గృహ నిర్మాణ పథకం, టిడ్కో గృహాలను ఏ ఒక్కరికీ పంపిణీ చేయకుండా మాటలతోనే సరిపుచుతున్నారని విమర్శించారు. ప్రభుత్వాల వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య వైషమ్యాలు సృష్టించి రెచ్చగొడ్తున్నాయన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాజధానికి నిధులు లేవన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఊసే లేదన్నారు. విశాఖ స్టీల్ ప్రయివేటీకరణ ఇలా ప్రతి విషయంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. విజయవాడ నగరపాలక సంస్థలో గత వామపక్షాల పాలనలో పన్నుల లేని ప్రజారంజక పాలన అందించామన్నారు. ప్రస్తుతం విఎంసిని పన్నులు వేసే సంస్థగా వైసిపి పాలకవర్గం మార్చివేసిందని దుయ్యబట్టారు. గడపగడపకు- మన ప్రభుత్వం కార్యక్రమంలో నగర ప్రజలు అధికార వైసిపిని ఛీకొడ్తుంటే, ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజల తరుపున సిపిఎం పోరాడు తుందన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ విజయవాడ నగరం కమ్యూనిస్టుల పాలనలోనే అభివృద్ధి చెందిందన్నారు. కృష్ణలంక 21, 22 డివిజన్లలో కానీ ఇతర డివిజన్లలో సిసి రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ ఇతర అన్ని రకాలుగా సిపిఎం ఆనాడు చేసిన అభివృద్ధేనన్నారు. ఆ తర్వాత అభివృద్ధి శూన్యమన్నారు. రణదివెనగర్, భూపేష్‌గుప్తానగర్, తారకరామానగర్ తదితర వాటి నిర్మాణం వెనుకాల సిపిఎం చేసిన పోరాటాలు, ప్రజల అండదండలు న్నాయన్నారు. కృష్ణారిటైనింగ్ వాల్ నిర్మాణం, యుజిడి, మంచినీరు, రహదారులు ఇలా ప్రతి సమస్య పరిష్కారం వెనుకాల సిపిఎం పోరాటాలు దాగి ఉన్నాయన్నారు. ప్రస్తుతం 20, 21 డివిజన్ల పరిధిలో నిర్మాణం జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఒక్క ఇల్లు కూడా పోకుండా దాని నిర్మాణం ప్రారంభమయిందంటే సిపిఎం పోరాటాలు, ప్రజల అండదండలే కారణమన్నారు. నగరంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా సిపిఎం పోరాడుతుందన్నారు. సిపిఎం విధానాలు నచ్చి 21వ డివిజన్‌లో 35 మంది, వారి కుటుంబాలు సిపిఎంలో చేరాయన్నారు. ఆయా కుటుంబాల వారికి అభినందనలు తెలిపారు. సిపిఎంలో చేరిన వారిలో మురళి, కసర లక్ష్మణ, శాంతరావు, మర్రి ఏడుకొండలు, ముడుసు వెంకటరత్నం, బుర్రె శ్రీను, ఆడేపు నాగరాజు, వేల్పూరు రాజేంద్ర, తాడిశెట్టి నాగేంద్రబాబు, వేల్పూరి దుర్గారావు, వేల్పూరి గోపి, తాడిశెట్టి ఫణీంద్రబాబు, వేల్పూరి రాజేష్, కట్టాలింగయ్య, కొరివి మహేష్, పులి చక్రి, కొరివి రాకేష్, సంగం చంటి, ఊరుగుండ్ల శేఖర్, పులకరం నరసింహారావు, పురకరం శేఖర్, పులకరం శాయి, కట్టా సాయి, గడే శివశంకర్, పులకరం కిషోర్, వేమన శామ్యూల్, వేమన విజ్జి, దార్ల నాగార్జున, ఇ.రవి, బి.హర్ష, కగ్గా శ్రీను, తిప్పాని మల్లేశ్వరరావు, మదగాని దుర్గారావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు నగర కార్యదర్శి బోజడ్ల నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు పుప్పాల కృష్ణ, బత్తుల చిన్నారావు, నగర కమిటీసభ్యులు కోరాడ రమణ, తమ్మిన చంద్రశేఖర్, నాయకులు కె శివాజి, వి.గోపి, కుమార్, లక్ష్మణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గడుపులోగా అభివృద్ధి పనులు పూర్తి

మాదిరిగానే ఈ ఏడాది కూడా సమ్మర్ యాక్షన్ ప్లాన్ రడీ చేసుకుంటున్నాం. త్వరలోనే అంతా వీటికి అంచనాలు తయారు చేసి, టెండర్లను పిలవడం జరుగుతుంది. నీటి ఎద్దడికి ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదు.

ప్రశ్న: విఎంసి నూతన భవన నిర్మాణం పనులు పూర్తి చేసేందుకు తీసుకుంటున్న చర్యలు?

జ: గత పాలకవర్గం రూ.32 కోట్లతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన విఎంసి నూతన బిల్డింగ్ సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు జి+2 నిర్మాణం పనులు స్లాబ్ దాక వచ్చి ఆగిపోయాయి. స్లాబ్ నిర్మాణం జరిగిన వరకు వినియోగం లోకి తీసుకురావాలని నగర మేయర్, కమిషనర్ ఇచ్చిన ఆదేశాల మేరకు రూ. రెండు కోట్లు అంచనా విలువతో జనరల్ నిధులతో పనులు చేయించి, వినియోగంలోకి తీసుకురావాల్సి ఉంది. పనుల టెండర్ దశ కూడా పూర్తి అయింది. త్వరలోనే భవనానికి సంబంధించి అన్ని రకాల పనులు ప్రారంభమవుతాయి.

ప్రశ్న: నీటి మీటర్ల పరిస్థితి ఏమిటి?

జ. ఈ అంశానికి సంబంధించిన సమాచారం కమిషనర్ చెప్పాల్సి ఉంటుంది.

ప్రశ్న: గడపగడపకు మన ప్రభుత్వం కింద చేపట్టిన పనులు ఏమిటి?

జ: మూడు సర్కిల్స్ పరిధిలోని ప్రతి సచివాలయం పరిధిలో చేయాల్సిన వివిధ అభివృద్ధి పనులకు రూ. 31 కోట్ల అంచనా విలువతో 240 వర్క్స్ మంజూరు కాగా, వాటిల్లో రూ.146 వర్క్స్ ప్రొగ్రెసివ్‌లో ఉండగా, 20 వర్క్స్ పూర్తి కాగా, మరో 60 వర్క్స్ టెండర్ దశలో ఉన్నాయి. ప్రతి సచివాలయం పరిధిలో రూ. 20లక్షల విలువ కల్గిన వర్క్స్ చేపట్టవచ్చు. ఇప్పటి వరకు రూ. రెండు కోట్ల విలువ కల్గిన వర్క్స్ కంప్లీట్ కాగా, మొత్తం రూ. ఐదు కోట్ల వరకు చెల్లింపులు చేయాల్సి ఉండగా, ఆ నిధులు కూడా మంజూరు అయ్యాయి.

ప్రశ్న: 14వ ఆర్థిక సంఘం నిధులు, వాటి పరిస్థితిపై వివరించగలరు?

జ: 14వ ఆర్థిక సంఘంనకు సంబంధించిన వర్క్స్ మొత్తాన్ని ఈ మార్చి చివరి నాటికి పూర్తి చేయాల్సి ఉంది. దీనికి సంబంధించి రూ. 30 కోట్ల మేర 25 రకాల వర్క్స్ పూర్తి చేయాల్సి ఉంది.

ప్రశ్న: నాడు-నేడు స్కీమ్‌కు సంబంధించిన వర్క్స్ ప్రొగ్రెస్ ఎలా ఉంది?

జ: నగర పరిధిలోని 82 మునిసిపల్ స్కూల్స్ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల్లో 97 శాతం పూర్తి అయ్యాయి.

ప్రశ్న: నగరంలో కొత్తగా నిర్మాణం చేపట్టిన అర్బన్ హెల్త్ సెంటర్లు పూర్తి అయినవి ఎన్ని, ఇంకా ఎన్నింటిని చేపట్టాల్సి ఉంది?

జ: విజయవాడ నగర పరిధిలో చేపట్టిన 12 అర్బన్ హెల్త్ సెంటర్లలో ఇప్పటి వరకు 11 సెంటర్లు నిర్మాణంతో పాటు అన్ని రకాలుగా సదుపాయాల కల్పన ఏర్పాటు చేయడం జరిగింది. రామలింగేశ్వర్‌నగర్‌లో చేపట్టిన ఒకటి స్లాబ్ మట్టం దశలో కోర్ట్ స్టే కారణంగా నిర్మాణ పనులు నిలిచిపోయాయి. నియోజకవర్గానికి నాలుగు చొప్పున మంజూరు అయ్యాయి. ఒక్కొక్కటి కోటి చొప్పున వ్యయం చేయడం జరిగింది. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన నిధులతో వీటిని ఏర్పాటు చేయడం జరిగింది. మరో 28 పాత అర్బన్‌హెల్త్ సెంటర్లను ఒక్కొక్కటి రూ. 10 లక్షల చొప్పున అభివృద్ధి పరచడం జరిగింది.

ప్రశ్న: విఎంసికి చెందిన వెహికల్ డిపోతో పాటు ఎక్సెల్‌ప్లాంట్ అభివృద్ధికి కేటాయించిన నిధులు?

జ: ఈ రెండింగ్ అభివృద్ధి పనులకు రూ. మూడు కోట్ల వరకు కేటాయించి, అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

ప్రశ్న: 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనుల పరిస్థితిపై?

జ: 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.100 కోట్ల ద్వారా పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఎయిర్‌క్వాలిటీ పనులకు సంబంధించిన వర్క్స్, దాని మిషనరీ, గ్రీనరీ అభివృద్ధి, రోడ్లు, వాటర్ సప్లై, నాలుగు రిజర్వాయర్ల నిర్మాణం, అర్బన్‌హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు తదితర అబివృద్ధి పనులను చేపట్టి వాటి అమలుకోసం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఉత్సాహంగా 'చదవటం- మాకిష్టం'

ప్రజాశక్తి-విజయవాడ: 'చదవటం-మాకిష్టం' కార్యక్రమం సత్యనారాయణపురంలోని చిత్తరంజన్ గ్రేడ్-2 గ్రంథాలయంలో ఆదివారం ఘనంగా జరిగింది. వివిధ పాఠశాలల చిన్నారులు హాజరై కథలు చదివారు. పాటలు పాడారు. పద్యాలు వినిపించారు. వారు ఎంతో ఆశక్తి, ఉత్సాహాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి పి.సంపత్‌కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల ప్రతిభ మరింతగా రాణిస్తుందని తెలిపారు. సాహిత్య వేత్త- నెమ్మాని సీతారామ మూర్తి మాట్లాడుతూ... గ్రంథాలయం వల్ల సమాజానికి ఎంతో ఉపయోగం ఉంటుందని ఆయన అన్నారు. విద్యార్థులు ప్రతి రోజూ చదవటానికి ఒక గంట సమయం కేటాయించాలన్నారు. విద్యార్థులు ఆంగ్లంతో పాటు తెలుగు భాషలో కూడా రాణిస్తే వారి మేధస్సు మరింతగా వికశిస్తుందన్నారు. సుమతి వేమన పద్యాలు కంఠస్థం చేయడం వల్ల వారిలో ధారణా శక్తి పెరుగుతుందన్నారు. పద్యాల పోటీల్లో పాల్గొన్న చిన్నారులకు పుస్తక బహుమతులు ఈ సందర్భంగా అందజేశారు.



నేటి నుంచి రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఈ నెల 27, 28 తేదీల్లో ఆంధ్రా లయోలా కాలేజీలో రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు ఎస్సిఈఆర్టి డైరెక్టర్ డాక్టర్ బి. ప్రతాప్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 6 నుండి 10 తరగతుల విద్యార్థులు తయారు చేసి, జిల్లాస్థాయిలో ఎంపికైన 260 సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి మంత్రి బొత్స సత్యనారాయణ, పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, పాఠశాల విద్యాశాఖ కమీషనర్, సమగ్రశిక్షా రాష్ట్ర పథక సంచాలకులు ఎస్.సురేష్‌కుమార్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. తిలకించేందుకు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు.

రాంబాబు కుటుంబానికి సింహాద్రి పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ

మండల పరిధిలోని అశ్వరావుపాలెం గ్రామానికి చెందిన మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు సోదరుడు రేపల్లె రాంబాబు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం ఆయన పెద్దకర్మ సందర్భంగా శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ వైసిపి పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రాంబాబు చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. రాంబాబు మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నలుకుర్తి పధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ముళ్ల చెట్ల తొలగింపు

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని వసుమట్ల గ్రామానికి చెందిన శ్మశాన వాటికకు రహదారికి ఇరువైపులా ముళ్ల పొదలు పెరిగిపోవడంతో గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా కార్యదర్శి, తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జంగిల్ క్లియరెన్స్ నిర్వహించారు. గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారిని తీసుకెళ్లేందుకు కృష్ణా నది ఒడ్డు వరకు ఉన్న రహదారి పూర్తిగా పూడిపోవడంతో గ్రామస్తుల అభ్యర్థన మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, వైసీపీ నాయకులు గోరుముచ్చు రమేష్, తోట జగన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం అవనిగడ్డ ఏడవ వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని మంట కలుపుతున్న ప్రభుత్వాన్ని సాగనంపాలని కోరారు. నవరత్నాల పేరుతో నవ మోసాలకు పాల్పడుతున్న ఈ సైకో ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో గద్దె దించి సైకిల్ పాలన తెచ్చుకోవాలన్నారు. అప్పుడే రాష్ట్రానికి మేలు జరుగుతుందని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, బండే నాగ వెంకట కనకదుర్గ, బండే రాఘవ, లుక్కా శ్రీనివాసరావు, విశ్వనాథపల్లి పాప, మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

యాదవులకు ఎంఎల్‌సి పదవి కేటాయించాలి


ప్రజాశక్తి- కలెక్టరేట్-కష్ణా

కృష్ణాజిల్లాలో యాదవులకు ఎం ఎల్ సి పదవి ఇవ్వాలని బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కృష్ణాజిల్లా మచిలీపట్నం యాదవ సేవ సంఘం కార్యాలయంలో యాదవ సంఘం నాయకులు మాట్లాడారు. యాదవ సంఘం నాయకులు పల్లపాటి వెంకట్రావు (చిన్నబాబు) నియోజకవర్గ అధ్యక్షులు, గౌరిపర్తి రాము , పట్టణ అధ్యక్షులు, మరియు కార్యవర్గ సభ్యులు దేవనబోయిన వెంకటకష్ణరావు , ఆళ్ళ దుర్గా , బత్రాజు సూరిబాబు , దేవనబోయిన రామాంజనేయులు , గంగుల నాంచారయ్య , బోయిన రమేష్ , సాంద్రమ్ సూర్యప్రకాష్ , డొక్కు తాతరావు , నీలాపాల రామకష్ణ , కారుమూరి నాంచారయ్య , కొనతం నాగేశ్వరరావు , బోయిన గంగరాజు (వెంకన్న) , బోయిన వెంకటేశ్వరరావు , బోయిన సత్యనారాయణ , బోయిన అంతర్వేది మరియు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేత పొలంలో 'రెవెన్యూ' హెచ్చరిక బోర్డు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం ముస్తాబాద శివారు వెదురుపావులూరు రెవెన్యూ పరిధిలో టిడిపి గన్నవరం మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావుకు చెందిన పొలంలో ఆదివారం రెవెన్యూ అధికారులు ఇది ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డు పెట్టారు. ఇది చెరువు



భూమిగా ప్రభుత్వ లెక్కల్లో ఉందని సర్వేకి వెళ్లిన రెవెన్యూ ఆర్ఐ వెంకట్, వీఆర్వో, సర్వేయర్లు తెలిపారు. ఆర్ఎస్ నం.308/4లోని 99 సెంట్లు భూమిని జాస్తి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు 50 ఏళ్ల క్రితం నుంచి సాగు చేసుకుంటున్నారు. 1998లో జాస్తి వెంకటేశ్వరరావు తల్లి జాస్తి రాజేశ్వరమ్మకు డీఫామ్ పట్టా ప్రభుత్వ అధికారులు ఇచ్చారు. ఆ తర్వాత ఆమె తన కుమారుడు జాస్తి వెంకటేశ్వరరావుకు భూమి అప్పగించారు. 25 సంవత్సరాలు గడిచిన తర్వాత టిడిపి నాయకుల పొలంలో రెవిన్యూ అధికారులు హెచ్చరికలు బోర్డు పెట్టడం చర్చనీయాంశమైంది. వెంకటేశ్వరరావుకు వారసత్వ ఆస్తిగా వచ్చిన పొలం ఇది. సచివాలయంలో భూ సర్వే నమూన రికార్డ్ ప్రకారం అడంగులు కాపీ గన్నవరం తహశీల్దార్ నరసింహారావు మంజూరు చేశారు. అందులో 308/4 నెంబర్ లోని 99 సెంట్లు భూమి కి జాస్తి తల్లి పేరుతో డిఫారం పట్టా నమోదు చేసినట్టుగా ఉంది.నిమ్మ సాగులో ఉన్న పొలానికి చెరువు భూమిగా చూపిస్తూ రెవెన్యూ అధికారులు బోర్డు ఏర్పాటు చేయడం వెనుక రాజకీయ కక్ష సాధింపు చర్యలు ఉన్నాయని టిడిపి నాయకులు అంటున్నారు. ఇటీవల గన్నవరంలో జరిగిన టిడిపి, వైసిపి గొడవ కేసులో జాస్తి వెంకటేశ్వరరావు నిందితుడుగా ఉన్నారు. ఇప్పుడు ఆయన పొలంలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టడం వెనుక ప్రభుత్వ పాత్ర ఉందని అంటున్నారు. విచిత్రం ఏమంటే రెవెన్యూ అధికారులు పొలంలో పెట్టిన బోర్డులో సర్వేనెంబర్ 308 అని ఉంది. కానీ జాస్తి వెంకటేశ్వరరావుకు జారీచేసిన నోటీసులో సర్వేనెంబర్ 308 /4 అని ఉండడం గమనార్హం. ఈ భూమిలోకి ఎవరు వచ్చినా, ఆక్రమించిన రెవెన్యూ అధికారులు తీసుకునే చర్యలకు బాధ్యులు అవుతారని పేర్కొన్నారు. ఇది ఖచ్చితంగా ప్రభుత్వ కక్ష సాధింపు చర్యగా టిడిపి నాయకులు బహిరంగంగా విమర్శిస్తున్నారు.

సృజనాత్మక శక్తులను పెంపొందించుకోవాలి

టెక్నో ఫెస్ట్‌లో ప్రొఫెసర్ జాషువా పాల్

ప్రజాశక్తి-అవనిగడ్డ

విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించడంలో టెక్నో పెస్ట్‌లు ఎంతగానో దోహదపడతాయని హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్ జాషువా పాల్ అన్నారు. అవనిగడ్డ మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలోని దివిసీమ పాలిటెక్నిక్




నమూనాలను పరిశీలిస్తున్న జాషువాపాల్

కళాశాలలో నిర్వహిస్తున్న టెక్నో పెస్ట్‌ను ఆదివారం ఆయన పరిశీలించారు. విద్యార్థులు, రైతులు, సామాన్యులకు ఉపయోగపడేలా తయారుచేసిన ఆటోమేటిక్ నీటి పిచికారీ యంత్రం, విద్యుత్ ఉత్పత్తి చేసే పరికరాలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. పుస్తకాల్లోని అంశాలను స్థానిక అవసరాలకు అనుగుణంగా ఉపకరణాలు తయారీకి విద్యార్థులు ఉపయోగించడం అభినందనీయమన్నారు. భూకంపాల హెచ్చరికల అలారం ప్రమాదాల నివారణకు విద్యార్థులు చూపిన పరిష్కారాలు గూగుల్ సహాయంతో తయారుచేసిన కొత్త యాప్లను పరిశీలించి విద్యార్థుల్లోని సృజనాత్మకతను ప్రోత్సహించేలా కళాశాల యాజమాన్యం అందిస్తున్న సహకారం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అండ్ చైర్మన్ టి పి ప్రకాష్, ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

వేణుగోపాలరావు కాంస్య విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-ఘంటసాల

సామాజికవేత్త ఆచార్య తుమ్మల వేణుగోపాలరావు విద్యాభివృద్ధికి చేసిన సేవలు అనిర్వచనీయమని పలువురు వక్తలు కొనియాడారు. గొర్రెపాటి ఫౌండేషన్ చైర్మన్, ప్రవాస భారతీయుడు గొర్రెపాటి రంగనాథబాబు, పలువురు దాతల సహకారంతో రూ.35 లక్షలతో ఘంటసాలపాలెంలో నూతనంగా నిర్మించిన ఆచార్య తుమ్మల వేణుగోపాలరావు వికాస కేంద్రం భవనాన్ని, అలాగే వేణుగోపాలరావు కాంస్య విగ్రహాన్ని ఆయన సతీమణి,



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న తుమ్మల కృష్ణాబాయి

విరసం వ్యవస్థాపక సభ్యురాలు తుమ్మల కృష్ణాబాయి ఆదివారం ప్రారంభించారు. అనంతరం 'వేణు మాస్టారి స్మృతులు' పుస్తకాన్ని విజయవాడ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఆర్కిటెక్చర్ బుద్ధవరపు సత్యనారాయణ మూర్తి ఆవిష్కరించారు. తెలుగు రాష్ట్రాల్లోని పలువురు ప్రిన్సిపల్స్, ప్రొఫెసర్లు, విశ్రాంత అధ్యాపకులు, సిద్ధార్థ కళాశాల మొదటి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సిద్ధార్థ కళాశాల ప్రథమ ప్రిన్సిపల్ ఆచార్య తుమ్మల వేణుగోపాలరావుతో ఉన్న పరిచయాలను గుర్తుకు తెచ్చుకున్నారు. విరసం వ్యవస్థాపక సభ్యురాలు తుమ్మల కృష్ణాబాయి, స్థల దాత వేమూరి ధనలక్ష్మి, గ్రామ ప్రముఖులు తుమ్మల గోపాలరావులను ఘంటసాలపాలెం సర్పంచ్ దోనె రజని - దోనె వెంకటేశ్వరరావు దంపతులు పూలదండలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.ఆర్.పరిమి, డాక్టర్ వేమూరి కష్ణమూర్తి, డాక్టర్ పి.జి.రావు, డాక్టర్ రమేష్, వేమూరి శ్రీలత, చెన్నై కల్చరల్ ఇంజనీరింగ్ రీసెర్చి సెంటర్ చీఫ్ సైంటిస్ట్ రామరాజు, వరంగల్ నీట్ విశ్రాంత ప్రొఫెసర్ శంకరరావు, ఎస్.ఆర్.కె.రెడ్డి, నాగేశ్వరరావు, సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థులు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకష్ణ, ఏఎంసీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, గ్రామప్రముఖులు మూల్పూరి వెంకయ్య, వేమూరి రాంబాబు, వేమూరి శివయ్య, తెలుగు రాష్ట్రాల విరసం అధ్యక్షుడు అరసవల్లి కృష్ణ, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి భానుమతి పాల్గొన్నారు.

ప్రగడ కోటయ్య విగ్రహావిష్కరణ

ఘంటసాల : రాజ్యసభ మాజీ సభ్యుడు, చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య విగ్రహాన్ని ఘంటసాల నందం బజార్ సమీపంలోని సామాజిక భవన ప్రాంగణంలో ఆదివారం రాత్రి ప్రథమ చికిత్స వైద్యులు కోదాటి నాంచారయ్య ఆవిష్కరించారు. చేనేత సంఘ నాయకులు మునగాల సుబ్బారావు మాట్లాడుతూ చేనేత సమస్యలను గూర్చి పార్లమెంట్ లో గళమెత్తిన మహనీయులని పేర్కొన్నారు. చేనేత సమస్యల పరిష్కారానికి కషి



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కోదాడి నాంచారయ్య

చేసిన గొప్ప నాయకుడు ప్రగడ కోటయ్య అని కొనియాడారు. ఆనాటి కాలంలో ఆలిండియా కాంగ్రెస్ చేనేత సంఘం అధ్యక్షులుగా ప్రగాఢ కోటయ్య చేనేత సమస్యలు పరిష్కారాన్ని కషి చేశారని తెలిపారు. అలాంటి మహనీయుని విగ్రహాన్ని ఘంటసాలలో ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘ నాయకులు జగ్గారపు నాగేశ్వరరావు, జానం సుధాకర్, కాగిత సుబ్బారావు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శిగా రామకోటేశ్వరరావు

మోపిదేవి : మోపిదేవి మండల పరిధిలోని కొక్కిలిగడ్డ గ్రామపంచాయతీ కార్యదర్శిగా కొల్లిపర రామకోటేశ్వరరావు బాధ్యతలు తీసుకున్నారు.మెరకనపల్లి, మేళ్లమర్తిలంక, ఉత్తర చిరువోలు లంక పంచాయతీలకు కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రామకోటేశ్వరరావు శనివారం కొక్కిలిగడ్డ గ్రామ సచివాలయంలో బాధ్యతలు తీసుకున్నారు. పంచాయతీ సర్పంచ్ దిడ్ల జానకీ రాంబాబు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ కార్యదర్శి వాకా రవికుమార్, డిజిటల్ అసిస్టెంట్ కేసగాని ఫణీంద్ర, వెల్ఫేర్ అసిస్టెంట్ చిముటూరి దుర్గా ప్రసాద్, గ్రామ సచివాలయ ఉద్యానవన శాఖ అసిస్టెంట్ నామన బాలాజీ తదితరులు పాల్గొన్నారు. కోసూరువారిపాలెం పంచాయతీ కార్యదర్శి ఉప్పాల వెంకటేశ్వరరావు ఇప్పటివరకు బాధ్యతలు నిర్వహించారు.

చైల్డ్‌హుడ్ ఫ్రెండ్స్ ఆర్థిక సాయం

అవనిగడ్డ : మూడు నెలల క్రితం పక్షవాతానికి గురై మంచానికి పరిమితమై జీవన భృతి లేక ఇబ్బందులు పడుతున్న పులిగడ్డ గ్రామానికి చెందిన దిడ్ల శ్రీనివాసరావు కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం చైల్డ్ ఫుడ్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం పులిగడ్డలోని శ్రీనివాసరావు కుటుంబం వద్దకు వెళ్లి మన గ్రూపు సభ్యులు శ్రీనివాసరావును పరామర్శించి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ సభ్యులు మత్తి శ్రీనివాస రావు, డి.లీలాకృష్ణ, అలపర్తి గోపాలకృష్ణ సామర్ల మల్లిఖార్జునరావు, యాసం శోభన్‌బాబు, అన్నపురెడ్డి పిచ్చయ్య, బండే శ్రీను, కె.రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు చింతలమడ బాధితుల దీక్షలు

అవనిగడ్డ : చింతలమడ రోడ్డు ప్రమాద బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్‌చేస్తూ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం చల్లపల్లి తహతాసిల్దార్ కార్యాలయం ఎదుట ఒకరోజు దీక్ష నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, కర్ర సుధాకర్ తెలిపారు.

ఎడ్లలంకలో ఘర్షణ

అవనిగడ్డ : ఎడ్ల లంక గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న సంఘటనలు ఘర్షణలకు దారితీశాయి. గ్రామంలో కొందరు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ వలలు మోటార్ సైకిల్ దగ్ధం చేసి గ్రామస్తులను ఇబ్బందులకు గురి చేయగా దీనిపై అవనిగడ్డ పోలీసులు ఎంక్వయిరీ జరుగుతున్న సమయంలోనే అధికార రాజకీయ పార్టీ నేతలను ఇరుగ్రూపుల నేతలను ఆశ్రయించారు. వారితో ఎమ్మెల్యే కార్యాలయంలో ఒక సమావేశం నిర్వహించి తాత్కాలికంగా వారి మధ్య సమస్య పరిష్కరించారు. గ్రామంలో కూర్చొని ఈ సంఘటనకు పాల్పడుతున్న దోషులు ఎవరో తేల్చుకొని రావాలని సూచించడంతో సమస్య మరింత రసాభాసగా మారింది. దీనితో గత రాత్రి గ్రామంలోని పెద్దలు ఇరుగ్రూపుల వారిని పిలిపించి ఒక పరిష్కారం చేసే ప్రయత్నం చేశారు. కొందరు ఆకతాయిలు నోటి దురుసు ప్రవర్తనతో బాధిత ఇరుగ్రూపుల మధ్య గొడవ తార స్థాయికి చేరింది.

యుకెలో ఉన్నత విద్యపై విద్యార్థుల ఆసక్తి

గ్లోబల్ ట్రీ యుకె ఫెయిర్‌కు విశేష స్పందన

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

యుకెలో విద్యను అభ్యసించడానికి ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారని, గ్లోబల్ ట్రీ సంస్థ విదేశాలకు వెళ్లి విద్యను అందించేందుకు సరైన మార్గదర్శకం వహించి ఉన్నతవంతులుగా తీర్చిదిద్దుతుందని గ్లోబల్ ట్రీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకర్ ఆలపాటి అన్నారు. గ్లోబల్ ట్రీ సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని హోటల్ వివంతలో 'యుకె బిగ్ బెన్ ఎడ్యుకేషన్ ఫెయిర్- 2023'ని ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విదేశాలల్లో చక్కటి విద్యను అందించడంతో పాటు వసతి, స్కాలర్‌షిప్ పొందే విధంగా తమ సంస్థ ప్రోత్సాహం అందిస్తుందన్నారు. దేశంలోనే అతి కొద్ది సంస్థలకు ఇచ్చే బ్రిటీష్ కౌన్సిల్ సర్టిఫైడ్ గుర్తింపు తమ సంస్థకు ఉందని తెలిపారు. సాధారణంగా విదేశీ విద్యాలయాల్లో చదివే విద్యార్థులకు ఆఫర్ లెటర్ రావడానికి రెండు నెలలు పడుతుందని, తమ సంస్థ ద్వారా నిర్వహించే ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో కొన్ని విశ్వవిద్యాలయాలు స్పాట్ ఆఫర్ లెటర్లు ఇచ్చాయని, కొన్ని విశ్వవిద్యాలయాలు ఒకటి రెండు రోజుల్లో ఇచ్చేందుకు విద్యార్థులతో ఒప్పందం కుదుర్చుకున్నాయని తెలిపారు. గ్లోబల్ ట్రీకి దేశ వ్యాప్తంగా 16 శాఖలు ఉన్నాయన్నారు. ఎటువంటి ప్రాసెసింగ్ ఫీజు లేకుండా తాము ఫెయిర్ నిర్వహించామని సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొని యుకె వర్శిటీలు అక్కడ అందిస్తున్న కోర్సులు, ఫీజులు, స్కాలర్‌షిప్ వివరాలు, వసతి, వీసా సౌకర్యంతో పాటు ఉద్యోగ అవకాశాలు గురించి అడిగి తెలుసుకున్నారని తెలిపారు. గ్లోబల్ ట్రీ కంట్రీ హెడ్ నమ్రత



మాట్లాడుతూ తమ సంస్థకు ట్రావెల్, ఎకామడేషన్, ఎడ్యుకేషన్ లోన్ పార్టనర్స్ కూడా ఉన్నారని తెలిపారు. ఆయా సంస్థలు విద్యార్థుల ప్రయాణం, వసతి, సౌకర్యాలు, తక్కువ వడ్డీకి విద్యా రుణాలు అందించనున్నాయని తెలిపారు. తాము నిర్వహించిన ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో యుకెకు చెందిన 30 విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ ట్రీ ప్రాపెస్ హెడ్ శ్రీకాంత్ కొణిజేటి పాల్గొన్నారు.

సాగర్ జలాలు విడుదల చేయాలి

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలానికి సాగర్ జలాలను విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం.మాధవరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం రెడ్డిగూడెం అమర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ



వాతావరణ ప్రతికూల పరిస్థితులు కారణంగా మామిడి రైతులు పెద్ద ఎత్తున నష్టపోయే ప్రమాదం ఉందని, ఉన్న వరకైనా మామిడి నిలబడాలంటే నీరు అవసరం ఉందన్నారు. అలాగే మండలంలో మొక్కజొన్న, ఎర్రనూలు పంటను రైతులు సాగు చేస్తున్నారనీ, ఆ పంటలకు కూడా నష్టం రాకుండా ఉండేందుకు సాగునీటి అవసరం ఉందని, అధికారులు వెంటనే సాగర్ జలాలను విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి బొల్లారెడ్డి మోహన రెడ్డి, అధ్యక్షుడు అప్పిరెడ్డి, ఉయ్యూరు కృష్ణారెడ్డి, రైతు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు కష్టపడి చదువుకోవాలి

ప్రజాశక్తి-నందిగామ: విద్యార్థులు కష్టపడి పట్టుదలతో చదువుకోవాలని జిల్లా జడ్జి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.



శనివారం రాత్రి నందిగామలో శ్రీ రామకష్ణ విద్యా సంస్థల 46వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ సబ్ కోర్టు జడ్జి వి.లక్ష్మీరాజ్యం, ఎంఇఒ బాలాజీ, నందిగామ జూనియర్ సివిల్ జడ్జి రమణారెడ్డి, పాఠశాల డైరెక్టర్ వి.పూర్ణీష్, ప్రధానోపాధ్యాయులు వి.దుర్గా భవాని, పాఠశాల గౌరవాధ్యక్షులు వి.సత్యనారాయణ మూర్తి, పాఠశాల కరస్పాండెంట్ జానకిదేవి, అంబడిపూడి సత్యనారాయణ, కెవిఆర్ కళాశాల రిటైర్డు ప్రిన్సిపాల్ తుర్లపాటి కోటేశ్వరరావు, విశ్వేరశర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చదువులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు.

దుర్గమ్మకు బంగారు ఆభరణం అందజేత

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గమ్మ అలంకారం నిమిత్తం తెలంగాణా రాష్ట్రం ఖమ్మంకు చెందిన కృష్ణ కుటుంబ సభ్యులు 12.5 గ్రాముల బరువు కలిగిన బంగారు నత్తును ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహనాధికారి దర్భముళ్ల భ్రమరాంబను ఆదివారం కలిసి విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు దాత కుటుంబ సభ్యులకు అమ్మవారి దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు బుద్దా రాంబాబు, బచ్చు మాధవీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టూరిస్ట్ పోలీస్ అవుట్‌పోస్టు పరిశీలన

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి వద్ద ఏర్పాటు చేసిన టూరిస్ట్ పోలీస్ ఔట్ పోస్టును పోలీస్ కమిషనర్ కాంతి రాణా



టాటా ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యాటకులకు ఇబ్బందులు తలెత్తకుండా టూరిస్ట్ పోలీస్ అవుట్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి అవుట్ పోస్టులో సిబ్బంది 24 గంటలూ పర్యాటకులకు అందుబాటులో ఉంటారన్నారు. సిబ్బంది విజయవాడ నగరం, చుట్టుపక్కల అన్ని ముఖ్య పర్యాటక ప్రదేశాల గురించి, హాస్పిటల్స్, హోటల్స్ సమాచారంపై పూర్తి అవగాహన కలిగి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ ఎడిసిపి కె.శ్రీనివాసరావు, టాస్క్‌ఫోర్స్ ఎసిపి ఎన్.వి.రమణమూర్తి, పశ్చిమ డివిజన్ ఎసిపి కె.హనుమంతరావు, వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

నెలలోపు ఇళ్ల పట్టాలివ్వాలి

న్యూరాజరాజేశ్వరిపేటలో బాబూరావు పర్యటన

ప్రజాశక్తి-సింగ్‌నగర్: 57వ డివిజన్ న్యూరాజరాజేశ్వరిపేట వాసులకు నెలలోపు ఇళ్లపట్టాలు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. ఆవారం న్యూ రాజరాజేశ్వరపేటలో సిపిఎం నాయకుల పర్యటించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ వైసిప అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలైనా లబ్ధిదారులందరికీ పట్టాలిచ్చే ప్రక్రియ పూర్తి చేయలేదన్నారు. ఇళ్ల పట్టాలిస్తామని లబ్దిదారులను గంటల తరబడి ఎండలో నుంచో పెట్టి నలుగురికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. విజయవాడ నగరంలో వామపక్షాలు అధికారంలో ఉన్నప్పుడు సింగ్‌నగర్‌లో రూపాయిన్నరకి, పాయకాపురం శాంతినగర్ వాసులకు గజానికి 15 రూపాయలు చొప్పున పట్టాలిచ్చినట్లు తెలిపారు. టిడిపి ప్రభుత్వంలో డబ్బు కట్టిన వారందరికీ వాటినికి వెనక్కిచ్చి ఉచితంగా పట్టాలిస్తామని ఆనాడు ఎన్నికల్లో వైసిపి



ప్రజలతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు బాబూరావు

వాగ్దానం చేసిందని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు ఓట్లు పొందేందుకు తాత్కాలికమైన ఏర్పాట్లు చేసి ప్రజల్ని నమ్మించి మోసం చేశారని విమర్శించారు. న్యూ రాజరాజేశ్వరిపేట వాసులతో పాటు విజయవాడ నగరంలో అర్హులైన వారందరికీ ఉచితంగా పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటానికి సిపిఎం సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, నాయకులు టి.శ్రీనివాస్, డి.రమణ తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ అపోలోలో పేరెంట్స్ డే

ప్రజాశక్తి-నందిగామ: కాకతీయ అపోలో విద్యాసంస్థలో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకతీయ అపోలో విద్యాసంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఆధునిక పోకడలతో సెల్‌ఫోను, టివిలకు యువత ఇస్తున్న ప్రాధాన్యత పెద్దలకు ఇవ్వడంలేదన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అమ్మకు వందనం కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాపా భారతీ తదితరులు పాల్గొన్నారు.

చైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-నందిగామ: జాతీయస్థాయి రెండో క్యాట్ ఓలింపియాడ్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన నందిగామ చైతన్య పాఠశాల విద్యార్థులను ప్రిన్సిపాల్ గుత్తా ప్రదీప్ ఆదివారం అభినందించారు. పాఠశాలకు చెందిన బి.చేతన్, జె.సాయి, శ్రీ హర్ష, టి.శ్రీహిత గోల్డు మెడల్స్ సాధించారని తెలిపారు. పాఠశాల డీన్ జె.రవి కుమార్, ఇజిఎం మురళీకృష్ణ విద్యార్థులను అభినందించారు.

బ్యానర్ల తొలగింపు హేయం

ప్రజాశక్తి-వన్‌టౌన్: జనసేన పార్టీ కార్యాలయం వద్ద అర్ధరాత్రి పూట బ్యానర్లు తొలగించడం హేయమైన చర్య అని జనసేన నగర అధ్యక్షులు పోతిన మహేష్ మండిపడ్డారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో జనసేన పార్టీని, పోతిన మహేష్‌ని చూస్తే అధికార పార్టీకి భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. తెల్లవారుజామున 100 మందికి పైగా పోలీసులు, 30 మందికి పైగా విఎంసి సిబ్బంది వచ్చి బ్యానర్‌లు తొలగించాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. నగర వ్యాప్తంగా అక్రమ నిర్మాణాలు తొలగించడానికి మాత్రం అధికారులకు తీరిక దొరకడంలేదని విమర్శించారు. గత వారం రోజులుగా జరుగుతున్న పరిణామాలను ఎమ్మెల్యే తట్టుకోలేక బ్యానర్లు తొలగించాలని అధికారులను పంపించారని మహేష్ మండిపడ్డారు. రాబోయే రోజుల్లో విజయవాడలో వైసిపికి అడ్రస్ ఉండదన్నారు.




మాగల్లు ఇసుక క్వారీ రద్దు చేయాలని వినతి

ప్రజాశక్తి-నందిగామ: మండలంలో అనధికారికంగా నడుస్తున్న మాగల్లు ఇసుక ర్యాంపు రద్దు చేయాలని నందిగామ జర్నలిస్టులు నందిగామ ఆర్‌డిఒ రవీంద్రరావు కు వినతిపత్రం అందజేశారు. ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న సమాచారం తెలిసి న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన మీడియా ప్రతినిధులపై కేసులు నమోదు చేయటాన్ని ఎపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ నాయకులు ఆకుల వెంకటనారాయణ ఖండించారు. వేబిల్లు చించారని విలేకరులపై టిప్పర్ డ్రైవర్ ఫిర్యాదు చేయటాన్ని తప్పుబట్టారు. దీనిపై సమగ్ర విచారణ చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం మండల ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా, జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ షాబాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.



సృజనాత్మకతతో కూడిన విద్య అవసరం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఆట పాటలతో కూడిన విద్యా విధానంతో పాటు, విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించే విధంగా విద్యా బోధన చేయాలని అప్పుడే సత్ఫలితాలు సాధిస్తామని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ప్రముఖ విద్యావేత్త కెవికె శర్మ అన్నారు. సిద్ధార్థ నగర్‌లోని లిటిల్ బ్రెయిన్స్ పాఠశాలలో జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా సైన్స్ ప్రయోగాలు ఉపాధ్యాయుల శిక్షణా శిబిరాన్ని ఆదివారం పాఠశాల ఆవరణలో



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్సు బోధనలో ఉపాధ్యాయులు అనుసరించాల్సిన విధానాలు అలాగే విద్యార్థులకు ఆసక్తి కలిగించే విధంగా ఏవిధంగా బోధన చేయాలో సూచించారు. నిత్య జీవన విధానంలో దొరికే వస్తువులతో పిల్లలకు పాఠాలు అర్థమయ్యే విధంగా అతి సులభంగా భౌతిక, రసాయన, జీవ శాస్త్రాలను ఉపయోగించి పలు ప్రయోగాలను చేసి చూపించారు. అలాగే విద్యార్థి కేంద్రంగానే విద్యా బోధన జరగాలని అలా జరిగినపుడు ఏ పాఠశాల అయినా నూరుశాతం విజయం సాధిస్తుందన్నారు. సైన్సు పాఠాలు విద్యార్థులకు ఏవిధంగా ఆసక్తి కలిగించాలో తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుధా ప్రవీణ ముక్తేవి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులతో సైన్సు ఫెస్టును మార్చి 2వ తేదీన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ఫణి ప్రసాద్ ముక్తేవి, విద్యావేత్త కెవికె శర్మలను ఘనంగా సత్కరించారు.